


"రాముడు మన 'ఆత్మ', లక్ష్మణుడు 'చైతన్యం', సీత 'మన స్సు', మరియు రావణుడు 'అ హం' మరియు 'ప్రతికూలత'కు ప్రతీక. రావణుడి రూపంలో ఉ న్న అహంకారం, ఆత్మ (రాముడి) నుండి మనస్సును లాక్కుంది." ఒక పసిబిడ్డ, 'అమ్మను సంతోష పెట్టడానికి నేను ఏమి చేయాలి?' అని అడిగితే, ఆ తల్లి అప్పటికే ఆ బిడ్డతో సంతోషంగా ఉంటుం ది. ఆ బిడ్డ ఏమి చేసినా, తల్లి సంతోషంగా ఉ ంటుంది. ప్రియ మైన వారలారా, దేవుడు అప్ప టికే మీతో సంతోషంగా ఉన్నా డు. మీ హృదయాన్ని నిర్మలంగా, మనస్సును ఏకాగ్రతతో ఉంచు కోండి మరియు మీరు చేసే ఏ ప నిలోనైనా మీ నూటికి నూరు శా తం కృషిని పెట్టండి. మీరు చిత్త శుద్ధితో, చిరునవ్వుతో మరియు సేవ చేస్తూ ఉన్నప్పుడు, దేవుడు మీతో సంతోషిస్తాడు.మూడు 'ఎ స్'లను గుర్తుంచు కోండి -- చిత్త శుద్ధి, చిరునవ్వు మరియు సేవ.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 358 | శుక్రవారం | 30 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

పెట్టుబడులు పెట్టండి

సంరక్షకుడిగా సంపూర్ణ బాధ్యత నాదే



వ్యాపార వృద్ధి, లాభాల అంచనాలను రెట్టింపు చేసుకోవడానికి పెట్టుబడినీ రెట్టింపు చేయండి

తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి

విధానపరమైన మార్పులు సహా పెట్టుబడిదారులకు కావాల్సినవన్నీ అందిస్తాం

మీకున్న అడ్డంకుల్ని తొలగించడమే నా బాధ్యత

మీరూ మేము కలిస్తే చరిత్ర సృష్టించగలం

అభివృద్ధిలో కేంద్రం మాకు సహకరిస్తోంది

'ఇన్వెస్ట్ తెలంగాణ' సన్నాహక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : "తెలంగాణలో పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడికీ పూర్తి భద్రత కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది. రాష్ట్రంలో పెట్టే ప్రతి పెట్టుబడికీ నాది భరోసా" అని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను

మిగతా 2 లో



ఆపదలైతును ఆదుకోండి

రైతు డిక్లరేషన్ నుంచి సెల్ఫ్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పాలన

నాడు హామీలు నేడు హాలిడేలు

అన్నిటికీ హాలిడేలు ప్రకటించిన ప్రభుత్వానికే హాలిడే ఇవ్వాలి

రాష్ట్రం ఆగమవుతుంటే నీరో చక్రవర్తి తరహాలో రేవంత్ తీరు

పంటలు ఎండిపోతుంటే.. మూసీ సుందరీకరణ ఎందుకు?

డీపీఆర్ లేకుండానే లక్షన్నర కోట్ల ప్రజాధనం దోపిడీకి సెచ్ కరువు పరిస్థితుల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఎందుకు?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు డిమాండ్

రాష్ట్రం కరువుతో అల్లాడుతుంటే మూసీ సుందరీకరణకు లక్షల కోట్లు వెచ్చించడం ఎందుకని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. సాగునీరు లేదని రైతులు, తాగునీరు లేదని ప్రజలు ఆవేదన చెందుతుంటే ప్రభుత్వం లక్షన్నర కోట్ల మూసీ సుందరీకరణకు ప్రాధాన్యమివ్వడం ఏమిటని ప్రశ్నించారు.

మిగతా 2 లో

మల్లన్న సాగర్‌ను మట్టుపెట్టే కుట్ర

రిజర్వాయర్ కట్టను ధ్వంసం చేసే ప్రయత్నం : హరీశ్‌రావు



మళ్ళీ మళ్ళీ సర్ గడువు పొడిగింపు

తెలంగాణ, ఏపీల్లో నవంబరు 26 వరకూ

తుది జాబితా ప్రచురణ నవంబరు 30న

ఢిల్లీలో నవంబరు 25 వరకూ గడువు

తుది ఓటర్ల జాబితా డిసెంబరు 22న

సుప్రీం నిర్దేశించిన ఒక్క రోజులోనే ప్రకటన

క్లెయిములు, అభ్యంతరాల నమోదుకు గడువును పొడిగించాల్సిందిగా బుధవారం సుప్రీం కోర్టు నిర్దేశించిన సంగతి తెలిసిందే. అక్కడ ఇప్పట్లో ఎన్నికలు లేనప్పుడు అంత హడావుడి ఎందుకని కూడా ప్రశ్నించింది. గడువు పొడిగించాలంటూ సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిన ఒక్క రోజులోనే ఈసీ నుంచి నిర్ణయం వెలువడడం గమనార్హం.



జ్ఞానేశ్‌పై బహిరంగ అభిశంసన!

ఖర్గే నివాసంలో నేడు మాక్ పార్లమెంటు

.. వివరాలు 4లో

అవన్నీ ప్రభుత్వ భూములే



మియాపూర్‌లోని 550 ఎకరాల 39 గుంటల స్థలంపై సుప్రీంకోర్టు తుది తీర్పు

1949 నాటి జాగీర్ల రద్దు చట్టంతోనే అవి ప్రభుత్వ పరం

ఆ తర్వాత రెవెన్యూ అధికార్లతోకుమ్మక్కై కొందరి అక్రమాలు

పరిహారం తీసుకున్నాక ఏ హక్కులూ ఉండవు

సుప్రీంకోర్టు స్పష్టీకరణ

02

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్‌లోని 550 ఎకరాల 39 గుంటల విలువైన భూములు రాష్ట్ర ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్వే నంబర్లు 100, 101 పరిధిలోని సదరు భూములపై హక్కులు కోరుతూ బండారి రామచందర్‌తో పాటు ఇతర ప్రైవేటు వ్యక్తులు, కోఆపరేటివ్ సొసైటీలు దాఖలు చేసిన పలు సివిల్ అప్పీళ్లను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ వివాదంలో ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2003 ఏప్రిల్ 16న ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ సతీశ్‌చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం గురువారం 44 పేజీల తుది తీర్పును వెలువరించింది.



02

చికాకు మాటలకు చింతిస్తున్న

నాటి రాజకీయ పరిస్థితుల వల్లే మాట్లాడా

ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదు

ఆ మాటల్ని ఉపసంహరించుకుంటున్నా

'ఎక్స్'లో మాజీ మంత్రి కొండా సురేఖ పోస్ట్

రైతు ఖాతాల్లోకి ప్రధాని కిసాన్ నిధులు

04

9.34 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి

రూ. 18,690 కోట్లు జమ

నేడు పీఎం కిసాన్ నిధులు విడుదల

9.34 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,690 కోట్లు జమ

న్యూఢిల్లీ : పీఎం-కిసాన్ పథకం కింద దేశంలోని 9.34 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి శుక్రవారం ప్రధాని మోదీ నిధులను జమ చేయనున్నారు. 24వ విడత కింద రూ.18,690 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ కానున్నాయి. గుజరాత్‌లోని బనస్కాంతలో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ నిధులను బదిలీ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసన్ నుంచి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్-ఐఏఐఎఫ్) కింద నెలకొల్పిన 521 యూనిట్లును ఈ సందర్భంగా ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు.

మళ్ళీ మళ్ళీ సర్ గడువు పొడిగింపు

తెలంగాణ, ఏపీల్లో నవంబరు 26 వరకూ
తుది జాబితా ప్రచురణ నవంబరు 30న
ఢిల్లీలో నవంబరు 25 వరకూ గడువు
తుది ఓటర్ల జాబితా డిసెంబరు 22న
సుప్రీం నిర్దేశించిన ఒక్క రోజులోనే ప్రకటన

న్యూఢిల్లీ: క్లెయిములు, అభ్యంతరాల నమోదుకు గడువును పొడిగించాల్సిందిగా బుధవారం సుప్రీం కోర్టు నిర్దేశించిన సంగతి తెలిసిందే. అక్కడ ఇప్పట్లో ఎన్నికలు లేనప్పుడు అంత హడావుడి ఎందుకని కూడా ప్రశ్నించింది. గడువు పొడిగించాలంటూ సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిన ఒక్క రోజులోనే ఈసీ నుంచి నిర్ణయం వెలువడడం గమనార్హం. ఇక, తెలంగాణ, ఏపీలలో ఫిర్యాదులు, అభ్యంతరాల గడువును నవంబరు 26 వరకూ పొడిగించింది. ఓటర్ల తుది జాబితాను నవంబరు 30న ప్రచురిస్తారు. మహారాష్ట్రలో క్లెయిములు, అభ్యంతరాల నమోదుకు గడువును అక్టోబరు 26వ తేదీ నుంచి నవంబరు 13వ తేదీకి పొడిగించింది. నోటీసులు, క్లెయిముల పరిష్కారం నవంబరు 25 వరకూ కొనసాగుతుంది. తుది ఓటరు జాబితాను నవంబరు 30న ప్రచురిస్తారు. ఆయా రాష్ట్రాల్లో వివిధ కారణాలతో సర్ గడువును ఇప్పటికే పొడిగించిన సంగతి తెలిసిందే.

జ్ఞానేశ్‌పై బహిరంగ అభిశంసన!

ఖర్గే నివాసంలో నేడు మాక్ పార్లమెంటు

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై పోరును ఇండీ కూటమి తీవ్రతరం చేసింది. ఆయన్ను బహిరంగంగా అభిశంసించేందుకు శుక్రవారం మాక్ పార్లమెంటు నిర్వహించనుంది. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంకాగాంధీ వాద్రా, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, మాజీ స్పీకర్ మీరాకుమార్, టీఎంసీ నేత డెరెక్ ఓబ్రియన్, ఎస్‌పీ నాయకుడు హరేంద్ర మాలిక్, జేఎంఎంకు చెందిన మహువా మాజీ, సీపీఎం ఎంపీ జాన్ బిట్రాస్ తదితరులు భేటీ అయ్యా రు. మాక్ పార్లమెంటు ఎలా నిర్వహించాలో ఖరారు చేశారు. ఖర్గే నివాసంలోనే మీరాకుమార్ ఆధ్వర్యంలో దీనిని నిర్వహించాలని నిర్ణయించారు. జ్ఞానేశ్‌కుమార్‌పై బహిరంగ అభిశంసన తీర్మానాన్ని ఖర్గే ప్రవేశపెడతారు.

పోలీసులు, లాఠీలకు భయపడొద్దు

రాజ్యాంగాన్ని రక్షించేందుకు కలిసి నడుద్దాం
1న 'చలో ఢిల్లీ' మార్చ్‌కు తరలి రండి: రాహుల్

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనుకునేవారంతా నవంబరు 1న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ రాంలీలా మార్చ్'కు తరలిరావాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసుల చర్యలకు ఎవరూ భయపడొద్దన్నారు. "పోలీసులకు, లాఠీలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. బీజేపీ ఏం చేయలేదు. మాతో కలిసి మార్చ్‌లో పాల్గొనండి. అందరం కలిసి రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడుకుందాం. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ఇది దేశానికి సంబంధించిన మార్చ్. ఇది మీ మార్చ్. మీరంతా తరలి రండి" అని రాహుల్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్‌లో వీడియో సందేశం పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ఓట్ చోరీని అడ్డుకొని రాజ్యాంగాన్ని కాపాడేందుకే తమ పోరాటమని పేర్కొన్నారు. ఈ మార్చ్ ఏ రాజకీయ పార్టీకీ చెందింది కాదన్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ల వల్ల ప్రజలంతా విసిగిపోయారని.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనుకునేవారంతా మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. అలాగే పార్టీలకతీతంగా విద్యార్థి సంఘాలు కూడా మార్చ్‌లో పాల్గొనాలని రాహుల్ పిలుపునిచ్చారు.

పారబాటున ప్రొఫెసర్ నిర్బంధం

తర్వాత క్షమాపణలు చెప్పిన తమిళ పోలీసులు

చెన్నై : తమిళనాడుకు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త, ప్రొఫెసర్ కలైయరసన్‌ను పోలీసులు పొరపాటున నిర్బంధించి ఆ తర్వాత క్షమాపణలు చెప్పారు. కలైయరసన్ చెన్నై డెవల్‌పమెంట్ రీసెర్చ్ సెంటర్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అయితే, బుధవారం వేకువజామున పమ్మల్ డీ4 శంకర్‌నగర్ పోలీసుస్టేషన్‌కు చెందిన పోలీసులు మఫ్టీలో కలైయరసన్ నివాసానికి వెళ్లి పల్లావరం టీవీకే ఎమ్మెల్యే జె.కామాక్షిని ఇన్‌స్టాగ్రామ్‌లో దూషించారంటూ ఆయనను అరెస్టు చేశారు. తనకు ఇన్‌స్టా ఖాతా లేదని ప్రొఫెసర్ చెప్పినా పోలీసులు వినిపించుకోకుండా ఓ వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఆ తరువాత ఎవరెవరికో ఫోన్ చేసిన పోలీసులు.. ప్రొఫెసర్ ఫొటోతో వేరెవరో ఫేక్ ఖాతా సృష్టించారని గుర్తించారు. దీంతో తాము పొరపాటున అరెస్టు చేశామంటూ కలైయరసన్‌ను 3 గంటలు తర్వాత ఆయన ఇంటి వద్ద విడిచిపెట్టి వెళ్లిపోయారు. దీనిపై కలైయరసన్ డీజీపీకి గురువారం ఫిర్యాదు చేశారు. కాగా గురువారం సాయంత్రం సీఎం విజయ్ నుంచి పిలుపు రావటంతో ప్రొఫెసర్ కలైయరసన్ సచివాలయానికి వెళ్లి ఆయన్ని కలిశారు. జరిగిన ఘటన పట్ల సీఎం విచారం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

పీఎన్‌బీ కస్టమర్ల ఖాతాల నుంచి 35 కోట్లు మాయం

గ్రేటర్ నోయిడా బ్రాంచ్‌లో ఘటన..
మేనేజర్ సహా ఐదుగురు ఉద్యోగుల సస్పెన్షన్

గ్రేటర్ నోయిడా : వారు బ్యాంకుకు వెళ్లిందీ లేదు.. చెక్కులు, విత్‌డ్రాయల్ ఫారాలు, ఏ పత్రాలపై సంతకాలు చేసి పంపిందీ లేదు. కనీసం లావాదేవీల మెస్సేజ్‌లు, ఓటీపీలూ వారి ఫోన్లకు రాలేదు.. అయినా ఫిక్స్‌డ్ డిపాజిట్లు సహా పొదుపు ఖాతాల్లోని కోట్లాది రూపాయల సొమ్ము మాయమైంది. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడా పరిధిలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) బ్రాంచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఖాతాదారులకు చెందిన రూ.35 కోట్ల మేర సొమ్ము మాయమైంది. కొందరు ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా.. ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలోనే వారంతా బ్యాంకు ఎదుట నిరసన చేపట్టారు. తమ డబ్బు తమకు చెల్లించి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి.. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఇటు బ్యాంకు ఉన్నతాధికారులు రంగంలోకి దిగి.. ఆ బ్రాంచ్ మేనేజర్ సహా ఐదుగురు ఉద్యోగుల్ని సస్పెండ్ చేశారు. దీనిపై అంతర్గత విచారణ చేపట్టారు. అయితే జరిగిన మోసం రూ.35 కోట్లకే పరిమితమా.. లేక ఇంకా ఎక్కువ మొత్తంలో నిధులు పక్కదారి పట్టాయా? అనేది దర్యాప్తు తర్వాతే స్పష్టత రానుంది.

పెట్టుబడులు పెట్టండి

మొదటి పేజీ తరువాయి



ఆహ్వానించారు. మీ పెట్టుబడులకు సంరక్షకుడిగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఫ్యూచర్‌సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' సన్నాహక కార్యక్రమాన్ని గురువారం ఢిల్లీలో నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "మీ ఎదుట సుదీర్ఘ ప్రసంగం చేయడానికి నేను రాలేదు. మీ అభిప్రాయాలు తెలుసుకోవడానికి వచ్చాను. వ్యాపార, వాణిజ్య రంగంలో పారిశ్రామికవేత్తలకు మాకంటే ఎక్కువ అనుభవం ఉంది. వారి నుంచి నేర్చుకుని, సూచనలను అర్థం చేసుకుని అమలు చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలో ఎంత పెట్టుబడి పెట్టాలని అనుకుంటున్నారో తుది నిర్ణయం తీసుకోండి. వ్యాపార వృద్ధి, లాభాల అంచనాలను రెట్టింపు చేసుకోవడానికి మీ పెట్టుబడులను కూడా రెట్టింపు చేయండి" అని వ్యాఖ్యానించారు. పారిశ్రామికవేత్తలు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం నుంచి ఏం కావాలో చెప్పాలని, విధానపరమైన మార్పుల నుంచి అవసరమైన సహకారం వరకు అన్నింటినీ అందించేందుకు వ్యక్తిగతంగా తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. పారిశ్రామికవేత్తలు విజయాలు సాధించే మార్గంలో ఉన్న అడ్డంకులను తొలగించడమే తన బాధ్యతని తెలిపారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలతో హైదరాబాద్ పోటీ పడడం లేదని, న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతోనే పోటీ పడుతోందని చెప్పారు. ప్రపంచస్థాయి ఆలోచనలు, మెరుగైన విధానపరమైన సూచనలను పారిశ్రామికవేత్తలు అందించాలని కోరారు. వారి సూచనలను ప్రభుత్వ విధానాల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. "ప్రగతి పథంలో తెలంగాణ ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో ప్రపంచ పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలి. అంతా కలిసి ముందుకు సాగితే చరిత్ర సృష్టించగలం" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్రంతో కలిసి రాష్ట్రాభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై పెట్టుబడిదారులకు సందేహాలు ఉండొచ్చని, అయితే, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరుకావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించగా, వాటిలో హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణెకు మూడు కారిడార్లు రాష్ట్రానికి కేటాయించారని, వరంగల్, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు కూడా కేంద్రం సహకరిస్తోందని వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, నేవీ లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్‌తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రం నుంచి సహకారం అందుతోందని సీఎం తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజాసేవ విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి విషయంలో ప్రభుత్వ అతి జోక్యానికి బదులు సమర్థ పాలన అవసరమని అభిప్రాయపడ్డారు.

రాజీవ్ గాంధీ, పీవీల సంస్కరణలే పునాది

ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ సిద్ధమవుతున్న తరుణంలో దేశాభివృద్ధికి బాటలు వేసిన నాయకులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యువ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ కంప్యూటర్, టెలికం రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు దేశ ప్రగతికి పునాది వేశాయని కొనియాడారు. నేడు ఫోన్, ఇంటర్నెట్ లేని జీవితం ఊహించలేని పరిస్థితి ఏర్పడిందంటే అందుకు ఆనాటి ఆయన సంస్కరణలే కారణమన్నారు. రాజీవ్ గాంధీ హైదరాబాద్‌లో పైలట్ శిక్షణ పొందారని, అందుకే హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టామని గుర్తు చేశారు. ఇక, దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు కీలక సంస్కరణలు తీసుకొచ్చారని, సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపారని సీఎం రేవంత్ కొనియాడారు. హైదరాబాద్ జీవన విధానంలోనే ప్రపంచ దృక్పథం ఉందని, సంస్కరణలు, పారిశ్రామిక అభివృద్ధి, వ్యాపార స్ఫూర్తి తెలంగాణ ప్రజల జీవన విధానంలో భాగమని అన్నారు. హైదరాబాద్‌కు 400 ఏళ్ల కిందటే ప్రపంచ నగరంగా గుర్తింపు ఉందని, ప్రపంచీకరణ అనే మాట ప్రాచుర్యంలోకి రాకముందే అనేక దేశాల నుంచి వ్యాపారులు వచ్చి చార్మినార్ పరిసరాల్లో ముత్యాలు, సుగంధ ద్రవ్యాలు, నఖాసీ వస్తువుల వ్యాపారం చేశారని గుర్తు చేశారు. 1991 నుంచి వివిధ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో పెట్టుబడులకు అన్ని ప్రభుత్వాలు తమ వంతు సహకారం అందించాయని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్న సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్), అజయ్ బంగా (ప్రపంచ బ్యాంకు), శంతను నారాయణ్ (అడోబ్), ప్రేమ్ వత్స వంటి వారు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడం తోపాటు అంతర్జాతీయ స్థాయి ప్రతిభావంతులను అందించడంలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, వివేక్, ఎంపీలు అభిషేక్ మను సింఘ్వీ, రేణుకా చౌదరి, డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ విజయగాథతో మమేకం

జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్‌తో ఆస్ట్రేలియాకు తాండూరు కందులు
'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' కర్టెన్ రైజర్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్
ఐఎస్ఎం 2.0లో తెలంగాణను భాగస్వామిని చేయండి: దుద్దిళ్ల
'ఖేలో ఇండియా'ను ఘనంగా నిర్వహించండి: మాండవీయ



ప్రజా దీవెన, హైదరాబాద్ : వాణిజ్య, వ్యాపార, పెట్టుబడి రంగాల్లో తెలంగాణ విజయగాథలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉందని ఆయన గుర్తుచేశారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్‌తో తాండూరు కందులను ఆస్ట్రేలియాకు పంపించినట్లు వివరించారు. ఢిల్లీ తాజ్ ప్యాలెస్ హోటల్‌లో గురువారం జరిగిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026' కర్టెన్ రైజర్‌లో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశంలో దసరా, కర్వాచౌత్, దీపావళి పండుగలు కొనసాగుతున్నాయన్న ఆయన.. 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'ను మరో పండుగగా అభివర్ణించారు. 700 ఏళ్ల క్రితమే గణపతి చక్రవర్తి నౌకా వాణిజ్యంపై మోటుపల్లి శాసనం వేయించారని గుర్తు చేశారు. ఆనాడే వ్యాపారులు తమ పెట్టుబడులకు భద్రత, విధాన నిర్ణయాల్లో స్థిరత్వాన్ని కోరుకున్నారని.. ఇప్పుడు పారిశ్రామికవేత్తలూ అవే విధానాలను కోరుకుంటున్నారని చెప్పారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యసాధనకు భారతీయులంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చిన ఆయన.. ఆ దిశగా 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యాన్ని స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. కాగా.. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) 2.0లో తెలంగాణను భాగస్వామిగా చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా ఫ్యాబ్ ఇండస్ట్రీ, చిప్ డిజైన్ విభాగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా ఎదిగేందుకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ 2.0 లో పాల్గొనాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలను కోరారు.

ప్రధానిని ఆహ్వానించండి..

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ సూచించారు. గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి మాండవీయతో తెలంగాణ యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖేలో ఇండియా గేమ్స్ సన్నద్ధత, వేదికల సిద్ధత, మౌలిక సదుపాయాలు, రవాణా, వసతి, భద్రత తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. ఖేలో ఇండియా గేమ్స్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించాలని మాండవీయను శ్రీహరి కోరారు. ప్రధాని హాజరైతే జాతీయస్థాయిలో ప్రాధాన్యం లభించడంతోపాటు యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

నీటి వృథాపై ఫిర్యాదుకు పానీ యాప్

ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా దీవెన, హైదరాబాద్ : తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో.. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నీటిని వృథా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించనుంది. దీనిపై ఫిర్యాదు చేసేందుకు వీలుగా.. జలమండలి విభాగం (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) అభివృద్ధి చేసిన 'పానీ' మొబైల్ అప్లికేషన్‌ను.. గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో అధికారులతో కలసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. నీటి వృథాను ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేసి, వివరాలు నమోదు చేస్తే.. అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి కొరతను సమర్థవంతంగా ఎదుర్కొవాల్సిన అవసరముందని.. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి కుటుంబం నీటి వినియోగాన్ని 20శాతం మేర తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా నీటిని వృ**ఽ**థా చేస్తే 'పాన్' యాప్ ద్వారా వాటర్‌బోర్డు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆసక్తి ఉన్న పౌరులు ప్రభుత్వ గుర్తింపు కార్డుతో వాటర్‌బోర్డు వెబ్‌సైట్ https://hyderabadwater.gov.inలో వలంటీర్లుగా (వాటర్ వారియర్) నమోదు చేసుకోవాలని సూచించారు. పానీ యాప్‌లో ఫిర్యాదు చేసే వలంటీర్ల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉల్లంఘనలు జరిగితే నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తారని చెప్పారు. నీటి సంరక్షణలో చురుకుగా పని చేసే వలంటీర్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై అభినందిస్తారని తెలిపారు. వాహనాలు, ఆవరణలను కడిగేందుకు తాగునీటిని వినియోగించవద్దని, లీకేజీలు అరికట్టాలని మంత్రి సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. భవన నిర్మాణాలు, పార్కులు, పరిశ్రమలు, గార్డెనింగ్‌కు ఎస్‌టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని సూచించారు. నవంబరు 1 నుంచి భవన నిర్మాణాల్లో మొక్కల కోసం శుద్ధి చేసిన నీటిని వాడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

చికాకు మాటలకు చింతిస్తున్న



నాటి రాజకీయ పరిస్థితుల వల్లే మాట్లాడా
ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదు
ఆ మాటల్ని ఉపసంహరించుకుంటున్నా
'ఎక్స్'లో మాజీ మంత్రి కొండా సురేఖ పోస్ట్

ప్రజా దీవెన, హైదరాబాద్ : మాజీ మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలో అలా మాట్లాడానే తప్ప ఉద్దేశపూర్వకంగా కాదని తెలిపారు. నాడు తాను అలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందన్నారు. కేటీఆర్, వారి కుటుంబ సభ్యులను బాధపెట్టాలని గానీ, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలానే దురుద్దేశం గానీ తనకు లేవని తెలిపారు. తన వ్యాఖ్యలు కేటీఆర్‌ను, వారి కుటుంబాన్ని నొప్పించి ఉంటే అందుకు చింతిస్తూ, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు సురేఖ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సినీ నటులు నాగచైతన్య, సమంతల విడాకులకు కేటీఆర్ బాధ్యుడంటూ 2024అక్టోబరు 2న ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. దీనిపై నాగార్జున కోర్టులో కేసు వేయగా.. సురేఖ తనవ్యాఖ్యలనుఉపసంహరించుకోవడంతోపాటు విచారం వ్యక్తం చేశారు. దీంతో నాగార్జున కేసు వెనక్కి తీసుకున్నారు. ఇదే అంశంపై మాజీ మంత్రి కేటీఆర్ కూడా కోర్టును ఆశ్రయించారు. కోర్టులో కేసు నడుస్తున్న క్రమంలో సురేఖ వెనక్కి తగ్గడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కేసుల నుంచి ఉపశమనం కోసమే సురేఖ వెనక్కి తగ్గారని, గులాబీ గూటికి చేరేందుకు లైన్‌క్లియర్ చేసుకుంటున్నారనే చర్చ కూడా జరుగుతోంది.

ఫోన్ చూస్తోందని కూతురిని గొంతు పిసికి చంపిన తల్లి

ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు విఫలయత్నం
రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండల కేంద్రంలో ఘటన

ప్రజా దీవెన, హైదరాబాద్ : తరచూ ఫోన్ మాట్లాడుతోందని, వద్దని ఎంత చెప్పినా వినడం లేదనే కోపంతో కన్న కూతురిని ఓ తల్లి చంపేసింది. నేరాన్ని కప్పిపుచ్చేందుకు ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు విఫలయత్నం చేసింది. రంగారెడ్డి జిల్లా కొత్తూర్ లో ఈ ఘటన జరిగింది. షాద్‌నగర్ జోన్ డీసీపీ శిరీష రాఘవేందర్ వెల్లడించిన వివరాల ప్రకారం కొత్తూర్‌లో రాజు, విజయలక్ష్మి దంపతులకు వీరికి ముగ్గురు సంతానం. తొమ్మిదో తరగతి చదువుతున్న 14 ఏళ్ల పెద్ద కూతురు తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండటంతో తల్లి పలుమార్లు మందలించింది. ఈనెల 27న రాజు, విజయలక్ష్మి పని కోసం బయటకు వెళ్లారు. సాయంత్రం విజయలక్ష్మి ఒక్కత్తే ఇంటికొచ్చింది. పెద్ద కూతురు బడికి వెళ్లకపోగా, ఫోన్ చూస్తూ కనిపించింది. పట్టలేని ఆగ్రహంతో ఊగిపోయిన విజయలక్ష్మి.. కూతురు గొంతు పిసికింది. ఊపిరాడకపోవడంతో ఆ బాలిక మృతిచెందింది. ఆ వెంటనే భర్తకు ఫోన్ చేసిన విజయలక్ష్మి తాను ఇంటికొచ్చేసరికి బిడ్డ ఉరివేసుకుందని చెప్పింది. అతడు ఇంటికొచ్చి ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయమై పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించగా తానే చంపినట్లు ఆమె అంగీకరించింది. నిందితురాలిని పోలీసులు అరెస్టు చేశారు.

విద్యుత్తు లేక నిలిచిన పరిశ్రమను చూపించు

కేటీఆర్‌కు ఆది శ్రీనివాస్ సవాల్

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా లేక నిలిచిపోయిన ఒక్క పరిశ్రమను గానీ, ఐటీ కంపెనీని గానీ చూపించాలని కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో విద్యుత్తు కోతలు ఉన్నాయంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఈ మేరకు స్పందించారు. సీఎల్పీ మీడియా హాల్లో గురువారం ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిచోట్ల రైతులు ట్యాంకర్లతో నీటిని అందించి పంటలు కాపాడుకోవడానికి కారణం విద్యుత్తు కోతలు కాదని, ఆయా చోట్ల భూగర్భ జలాలు అడుగంటడంతోనే రైతులు ఆ పనిచేశారని వివరించారు. సన్న వడ్లకు ధర పెరిగి రైతులకు మేలు జరుగుతుంటే ప్రతిపక్షం ఓర్చుకోలేక పోతోందన్నారు

వారాణసిలో బీజేపీ ఓటమి మోదీపై వ్యతిరేకతకు నిదర్శనం

పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్
ఢిల్లీ ర్యాలీకి పార్టీ శ్రేణులను ఎలాగైనా తరలిస్తామని స్పష్టత

ప్రజా దీవెన, హైదరాబాద్ : ప్రధాని ప్రాతినిథ్యం వహిస్తున్న వారాణసి నియోజకవర్గం టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ప్రధాని మోదీపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అవాంతారాలు సృష్టించినా.. ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో నవంబరు 1న తలపెట్టిన ర్యాలీకి తెలంగాణ నుంచి కాంగ్రెస్ శ్రేణులను తరలిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు గాంధీభవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యూపీ, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్‌ను ఎద్దేవా చేస్తూ సోషల్ మీడియాలో ప్రధాని మోదీ చేసిన పోస్టుపై తీవ్రంగా స్పందించారు. ప్రధాని మోదీకి మీడియా ఫోబియా ఉందని, విలేకరుల సమావేశం పెట్టే ధైర్యం లేని ఆయన.. ఎక్స్‌లో వెకిలిగా పోస్టు చేసి ప్రధాని హోదాను దిగజార్చారన్నారు. వారాణసి లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి గెలిచారని టీపీసీసీ చీఫ్ ఈ సందర్భంగా చెప్పారు. ఆరెస్సెస్ హెడ్ క్వార్టర్స్, మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ సొంత నగరం నాగ్‌పూర్‌లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారని తెలిపారు. రక్షణ శాఖ మంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న లఖ్‌నవూ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని సమాజ్‌వాదీ పార్టీ సొంతం చేసుకుందన్నారు. ఇక, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాజకీయ ప్రాబల్యం ఉన్న పట్నాలోనూ ఆ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. కర్ణాటక ఫలితాలు చూపి ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఏదో అవుతుందని అంటున్న బీజేపీ నేతలు.. వారాణసి, నాగ్‌పూర్, ఫలితాలపై ఏమంటారని ప్రశ్నించారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబరు 1న ఇండి కూటమి తలపెట్టిన ర్యాలీకి వచ్చే కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం రైళ్లు కేటాయించడం లేదని ఆరోపించారు. అమిత్ షా రాకతో తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. ఇక, ఎల్‌నినో వంటి ప్రకృతి విపత్తుల అంశంలో రాజకీయాలు చేయడం తగదని హరీశ్‌రావుకు హితవు పలికారు. కొండా సురేఖకు కాంగ్రెస్ పార్టీ బాసటగా ఉంటుందని, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యల అంశం టీపీసీసీ క్రమశిక్షణా చర్యల కమిటీ పర్యవేక్షిస్తుందని టీపీసీసీ చీఫ్ చెప్పారు.



ఆపదరైతును ఆదుకోండి

రైతు డిక్లరేషన్ నుంచి సెల్ఫ్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పాలన
నాడు హామీలు నేడు హాలిడేలు
అన్నిటికీ హాలిడేలు ప్రకటించిన ప్రభుత్వానికే హాలిడే ఇవ్వాలి
పంటలు ఎండిపోతుంటే.. మూసీ సుందరీకరణ ఎందుకు?
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేతారక రామారావు డిమాండ్

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రం కరువుతో అల్లాడుతుంటే మూసీ సుందరీకరణకు లక్షల కోట్లు వెచ్చించడం ఎందుకని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. సాగునీరు లేదని రైతులు, తాగునీరు లేదని ప్రజలు ఆవేదన చెందుతుంటే ప్రభుత్వం లక్షన్నర కోట్ల మూసీ సుందరీకరణకు ప్రాధాన్యమివ్వడం ఏమిటని ప్రశ్నించారు. డీపీఆర్ బయటపెట్టకుండా, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా పనులు చేపట్టడంపై నిప్పులు చెరిగారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.

420 హామీలకు హాలిడే.. ఆరు గ్యా రెంటీలకు హాలిడే.. క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, పీఆర్సీకి హాలిడే, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు హాలిడే.. ఇలా అన్నిటికీ హాలిడే ప్రక టించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే మనం శాశ్వతంగా హాలిడేలు ఇవ్వాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో గురువారం శాసన మండలి లో విపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, జీవన్‌రెడ్డి, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్, చిరుమళ్ల రాకేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పుడేమో రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు తీసుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ పంటలు తామే కాపాడుకుంటామని రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన దుస్థితి నేడు ఏర్పడిందని మండిపడ్డారు.

నీరో చక్రవర్తి తరహా నిర్లక్ష్యం

రోమ్ నగరం తగులబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయిస్తూ కూర్చున్న తీరుగా సీఎం రేవంత్‌బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గోదావరి నుంచి సుమారు 750 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 250 టీఎంసీల నీటిని ప్రభుత్వం నిర్లక్ష్యంతో దిగువకు వదిలేసిందని విమర్శించారు. నీటిని ఎత్తిపోసుకోవాలని నాలుగు నెలల క్రితం తాము హెచ్చరించినా పట్టించుకోకపోవడం వల్లే రాష్ట్రం ఇవాళ కరువును ఎదుర్కొంటున్నదని మండిపడ్డారు. 'ఒకవైపు రాష్ట్రం కరువుతో అల్లాడుతున్నదని చెప్తున్నరు. కరువు మండలాలను ప్రకటిస్తున్నరు. అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నరు. మరోవైపు మూసీ సుందరీకరణ పేరుతో భారీ ప్రాజెక్టుకు తెరతీస్తున్నారు. ఇదేం పాలన? ఇదేం విచిత్రం?' అని నిలదీశారు.

రెండేండ్లుగా బీఆర్ఎస్ పోరాటం

మూసీ సుందరీకరణ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల ప్రాజెక్టుకు ప్రభుత్వం తెరతీసినప్పటి నుంచి ప్రజల తరపున గట్టిగా పోరాడుతున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని కేటీఆర్ పేర్కొన్నారు. తమ పార్టీ నాయకులు సబిత, కార్తిక్‌రెడ్డి, రాజేంద్రనగర్ నాయకులు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు



వెంకటేశ్, స్వామిగౌడ్ తదితరులు రెండేండ్లుగా మూసీ సుందరీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని గుర్తుచేశారు.

అమలువుతున్నది అనుముల రాజ్యాంగమా?

రాష్ట్రంలో అంబేదర్ రాజ్యాంగం అమలవుతున్నదా? లేక అనుముల రేవంత్‌రెడ్డి రాజ్యాంగం అమలవుతున్నదా? అని కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచారని విమర్శించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తుంటే అరెస్టు చేశారని మండిపడ్డారు. మూసీ వ్యవహారంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే, గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేసిన సుధీర్‌రెడ్డిని అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏడాదిన్నరగా పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్న కార్తిక్‌రెడ్డిని కూడా అరెస్ట్ చేశారు. ఇది ఏ రకమైన ప్రజాస్వామ్యం? ఈ రాష్ట్రంలో అంబేదర్ రాజ్యాంగం అమలవుతున్నదా? లేక అనుముల రేవంత్‌రెడ్డి రాజ్యాంగమా? మళ్లీ ఇందిరమ్మ ఎమర్జెన్సీ పరిస్థితులే వచ్చాయా? ప్రతి ప్రజాస్వామ్యవాది ఆలోచించాలి' అని విజ్ఞప్తిచేశారు.

మూసీ ప్రాజెక్టు డీపీఆర్ బయటపెట్టండి

మూసీ ప్రాజెక్టు డీపీఆర్ ఇప్పటివరకు బయటపెట్టలేదని, ఉంటే ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ శుద్ధికి సంబంధించి తమ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.4వేల కోట్లతో ఎస్టీపీలు చేపట్టినట్టు గుర్తుచేశారు. మొత్తం ప్రాజెక్టును సుమారు రూ.16వేల కోట్లలో పూర్తి చేయవచ్చని, కానీ కాంగ్రెస్ రూ.1.50 లక్షల కోట్లతో ప్రాజెక్టును చేపడుతున్నదని విమర్శించారు. 'మీరు ఫేజ్-1 అంటున్నారు. ఇంకా ఎన్ని దశల్లో ఈ ప్రాజెక్టును చేపట్టబోతున్నారు? మొదటి దశకే ఇంత భారీ వ్యయమని చెప్తున్నారు. ఈ నెల 29న టెండర్లకు ఏర్పాట్లు చేశారు. ఈ టెండర్లను వెంటనే నిలిపివేయాలి. మూసీ సుందరీకరణ పేరుతో జరుగుతున్న హడావుడిని ఆపాలి. రాష్ట్రం కరువులో ఉంటే ఈ సుందరీకరణ ఎందుకు? మళ్లీ వర్షాలు పడి రాష్ట్రం సుభిక్షంగా మారిన తర్వాత, సమగ్ర ప్రాజెక్టు నివేదికను విడుదల చేసి, ప్రజాభిప్రాయ సేకరణ సక్రమంగా నిర్వహించిన తర్వాతే ముందుకు వెళ్లాలి. డీపీఆర్ లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా, రాష్ట్రం కరువులో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టును ముందు కు తీసుకెళ్తే ప్రజలు క్షమించరు' అని హెచ్చరించారు.

బాధితులకు అండగా ఉంటాం..

మూసీ పరీవాహక ప్రజలకు తాము అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'ప్రజలు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా నిర్వహిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు తమ గొంతు వినిపించడానికి కోర్టును ఆశ్రయిస్తామంటున్నారు. మా న్యాయ విభాగం సహాయం కోరుతామని చెప్తున్నారు. వారందరికీ మేము అండగా ఉంటాం. బాధితుల పక్షాన పోరాడుతాం' అని స్పష్టంచేశారు.

పరిశ్రమలకు విద్యుత్ కొరత

రాష్ట్రంలో ఇప్పుడు పరిశ్రమల పరిస్థితి కూడా దారుణంగా మారిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. వారంలో సుమారు 30శాతం కార్యకలాపాలను జనరేటర్లపై నడుపాల్సి వస్తున్నదని పరిశ్రమల యజమానులు వాపోతున్నారని చెప్పారు. విద్యుత్ సరఫరా అయితే యూనిట్‌కు సుమారు రూ.6 నుంచి రూ.7 ఖర్చవుతుందని, డీజిల్ జనరేటర్లపై నడిపితే యూనిట్‌కు సుమారు రూ.35 ఖర్చవుతున్నదని అంటున్నారని, ఇంత భారీ వ్యయంతో పరిశ్రమలు ఎలా కొనసాగుతాయని ప్రశ్నించారు. ఐటీ పరిశ్రమల నుంచి కూడా ఫోన్లు వస్తున్నాయని, సాయంత్రం 6గంటల తర్వాత బయట తిరుగవద్దని ఉద్యోగులకు సూచిస్తున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిరంతరం పనిచేస్తే.. ఇప్పుడు మాత్రం నీటిని ట్యాంకర్ల ద్వారా తెచ్చుకునే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు సంబంధించిన ఇటీవల వచ్చిన వార్త క్లిప్పింగులను కేటీఆర్ మీడియాకు చూపించారు.

సామర్థ్యం పెరిగినా పవర్ హాలిడేలెందుకు?

కేసీఆర్ హయాంలో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ సామర్థ్యాన్ని సుమారు 7,700 మెగావాట్ల నుంచి 20వేల మెగావాట్లకు పెంచి అప్పగించామని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ సుమారు 19వేల మెగావాట్లకు చేరుకున్నా పవర్ హాలిడేలు ఎందుకు ప్రకటిస్తున్నారని ప్రశ్నించారు. సింగరేణిలో అవకతవకలు, బొగ్గు సరఫరాలో సమస్యలు దీనికి కారణమా? బొగ్గు ఉన్నా విద్యుత్ ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఇందుకు కారణమా? అని నిలదీశారు. ఎన్నికల ముందు రాహుల్‌గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించారని, అందులో 34 హామీలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఇప్పుడు రైతు సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రైతు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని కేటీఆర్ మీడియాకు చూపించారు.

కరువు పరిస్థితుల్లో గ్లోబల్ సమ్మిట్ ఏమిటి?

కరువు పరిస్థితుల్లో గ్లోబల్ సమ్మిట్‌లు నిర్వహించడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. పవర్ హాలిడేలు, సాగు హాలిడేలు ప్రకటించే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు ముందుకొస్తారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించబోయే గ్లోబల్ సమ్మిట్ గురించి పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పందిస్తూ.. తాము పదేండ్లపాటు ఎలాంటి గ్లోబల్ సమ్మిట్‌లు నిర్వహించకుండానే లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాగలిగామని స్పష్టంచేశారు. పెట్టుబడులు తేవడానికి ప్రచార ఆర్భాటాలు అవసరం లేదని స్థిరమైన విధానాలు ఉండాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం కరువు, కరెంట్ కోతలు, రైతుల సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వం మాత్రం గ్లోబల్ సమ్మిట్ పేరుతో ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నదని విమర్శించారు.

చంద్రబాబు పనితీరు భేష్

తెలంగాణలో కంటే ఏపీలో తక్కువ వర్షపాతం ఉందని.. అయినా అక్కడ కరువు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) అన్నారు. అక్కడి సీఎం చంద్రబాబు ముందు చూపుతో నీళ్లు ఎత్తిపోసుకున్నారని, అందుకే కరువు, క్రాప్ హాలిడేలు లేవని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఆయన తీరును అభినందిస్తున్నానని చెప్పారు. తెలంగాణలో లోటు వర్షపాతం 17 నుంచి 20 శాతం మాత్రమే ఉందని, అయినా సీఎం రేవంత్‌రెడ్డి వల్లే కరువు వచ్చిందని ఆరోపించారు. రాష్ట్రం కరువు, కరెంటు కోతలతో తల్లడిల్లుతుంటే గ్లోబల్ సమ్మిట్ పేరుతో రేవంత్ తన ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

మల్లన్న సాగర్‌ను మట్టుపెట్టే కుట్ర

రిజర్వాయర్ కట్టను ధ్వంసం చేసే ప్రయత్నం
ఎలాంటి అనుమతుల్లేకుండా సమీపంలో పేలుళ్ల పనులు
మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడం వెనుక కూడా కాంగ్రెస్ హస్తం ఉందన్న అనుమానాలు: హరీశ్‌రావు

ప్రజా దీవెన, గజ్వేల్/కుకునూరుపల్లి : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను కూల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో హెచ్ఎండబ్ల్యూఎస ట్యాంక్ కోసమంటూ చేపడుతున్న పేలుడు పనులతో మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్టను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని తెలిపారు. మల్లన్నసాగర్ వద్ద అనుమతులు లేకుండా జిలెటిన్ స్టిక్స్ పెట్టి రాత్రివేళల్లో బ్లాస్టింగ్ చేయడాన్ని చూస్తే ఇవే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. గతంలో మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంలోనూ కాంగ్రెస్ వాళ్లే ఏదైనా చేశారా.. అనే



అనుమానం కలుగుతోందన్నారు. ఈ విషయంపై అప్పట్లో ఇంజనీర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారని గుర్తుచేశారు. తిప్పారం గ్రామంలో ట్యాంక్ నిర్మాణం వద్ద చేసిన బ్లాస్టింగ్ పనులను, గ్రామంలో నెర్రెలు బారిన గోడలను, మల్లన్నసాగర్ కట్ట వద్ద సీపేజీని హరీశ్‌రావు గురువారం పరిశీలించారు. రిజర్వాయర్ కట్టకు కేవలం 150 నుంచి 200 మీటర్ల లోపల ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేయడం ఏంటని సైట్ ఇంజనీర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీసు అధికారులను అడిగితే పరిశీలిస్తామంటున్నారని, రెవెన్యూ అధికారులు తమకేమీ తెలియదంటున్నారని చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దీనిపై వెంటనే సమీక్షించాలని అనుమతి లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్న అధికారులు, ఏజేన్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వెంట దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ నేతలు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ ఉన్నారు.

అవన్నీ ప్రభుత్వ భూములే

మియాపూర్‌లోని 550 ఎకరాల 39 గుంటల స్థలంపై సుప్రీంకోర్టు తుది తీర్పు

1949 నాటి జాగీర్ల రద్దు చట్టంతోనే అవి ప్రభుత్వ పరం

ఆ తర్వాత రెవెన్యూ అధికార్లతోకుమ్మక్కై కొందరి అక్రమాలు

పరిహారం తీసుకున్నాక ఏ హక్కులూ ఉండవు.. సుప్రీంకోర్టు స్పష్టీకరణ

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్‌లోని 550 ఎకరాల 39 గుంటల విలువైన భూములు రాష్ట్ర ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్వే నంబర్లు 100, 101 పరిధిలోని సదరు భూములపై హక్కులు కోరుతూ బండారి రామచందర్‌తో పాటు ఇతర ప్రైవేటు వ్యక్తులు, కోఆపరేటివ్ సొసైటీలు దాఖలు చేసిన పలు సివిల్ అప్పీళ్లను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ వివాదంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2003 ఏప్రిల్ 16న ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ సతీశ్‌చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం గురువారం 44 పేజీల తుది తీర్పును వెలువరించింది. మియాపూర్ పరిధిలోని సర్వే నంబరు 100లో 277 ఎకరాల 5 గుంటలు, సర్వే నంబరు 101లో 273 ఎకరాల 34 గుంటలు.. మొత్తం 550 ఎకరాల 39 గుంటల భూమికి సంబంధించి దశాబ్దాలుగా వివాదం నడుస్తోంది. ఈ భూములపై హక్కులు కోరుతూ పలువురు వ్యక్తులు, హౌసింగ్ సొసైటీలు పలు రకాల క్రయవిక్రయ పత్రాలు, వారసత్వ పత్రాలతో కోర్టులను ఆశ్రయించారు. అయితే, 1912 నాటి రీ సర్వే రికార్డులు, సేత్వార్, క్లాస్సర్ రిజిస్టర్లను పరిశీలిస్తే ఈ భూములన్నీ స్పష్టంగా 'సర్కారీ పోరంబోకు' భూములుగానే నమోదై ఉన్నాయని సుప్రీంకోర్టు తీర్పులో వెల్లడించింది.

నిజాం ఫర్మానా.. జాగీర్ల రద్దు చట్టం

గతంలో నిజాం పాలన కాలంలో ఏర్పాటైన 'రైల్లీ కమిషన్' నివేదిక ఆధారంగా 1929లో నిజాం నవాబు ఫర్మానా జారీ చేశారు. దాని ప్రకారం మియాపూర్ సహా నాలుగు గ్రామాలను రఫీమున్నీసాబేగం వారసులకు కేటాయించినప్పటికీ నిజాం ముందస్తు అనుమతి లేకుండా ఆ ఆస్తులను విక్రయించడం, తనఖా పెట్టడం లేదా దానం చేయడం చెల్లదు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. 1949లో అమల్లోకి వచ్చిన 'జాగీర్ల రద్దు రెగ్యులేషన్' ప్రకారం సమస్త జాగీర్లు, పైగాలు ప్రభుత్వ పరిపాలన కిందకు చేరాయని తెలిపింది. జాగీర్ల రద్దు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా 1950-1953 మధ్యకాలపు పహాణీలలో, ఎలాంటి ఆధారాలు లేకుండానే రహీమున్నిసా బేగం పేరును పట్టేదారుగా చేర్చారు. ఆమె వారసులమని చెప్పుకుంటూ కొందరు.. ప్రైవేటు వ్యక్తులకు, సొసైటీలకు భూములు విక్రయించారు. 1982 భూకబ్జా నిరోధక చట్టం కింద ప్రత్యేక కోర్టులో నమోదైన వివిధ కేసుల్లో .. ప్రభుత్వాన్ని ఒక కక్షిదారుగా చేర్చకుండా పొందిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టేసింది. ప్రభుత్వాన్ని పార్టీగా చేర్చిన ఇతర కేసుల్లో ఇవి పోరంబోకు భూములని, కబ్జాదారులుగా మారిన ప్రైవేటు వ్యక్తులకు వీటిపై ఎలాంటి హక్కులూ లేవని తీర్పు ఇచ్చింది.

జాగీర్‌తో యాజమాన్య హక్కు రాదు

'జాగీర్' లేదా 'పైగా' కేటాయింపు అనేది కేవలం భూమి శిస్తు వసూలుకు లేదా సైనిక నిర్వహణకు ఇచ్చిన తాత్కాలిక హక్కు మాత్రమేనని, అది ఆస్తిపై శాశ్వత యాజమాన్య హక్కును (టైటిల్) కల్పించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 1949 జాగీర్ల రద్దు చట్టం సెక్షన్ 4, 5, 6 నిబంధనల ప్రకారం జాగీర్ల వ్యవస్థ పూర్తిగా రద్దయిందని, ఆయా భూములపై సర్వహక్కులూ ప్రభుత్వానికే సంక్రమిస్తాయని తేల్చిచెప్పింది. పూర్వ జాగీర్దారుల వారసులు నష్టపరిహారం లేదా అలవెన్సులకు మాత్రమే అర్హులవుతారని, అంతేతప్ప ప్రభుత్వ భూములను విక్రయించే హక్కు వారికి లేదని స్పష్టం చేస్తూ అప్పీళ్లను కొట్టేసింది.

పాలాలు, వ్యక్తిగత ఆస్తులకే మినహాయింపు

జాగీర్ల రద్దు చట్టంలో పేర్కొన్న మినహాయింపులను సుప్రీంకోర్టు ప్రస్తావించింది. ఆ చట్టంలోని రెగ్యులేషన్ 17 ప్రకారం జాగీర్దార్లు స్వయంగా సేద్యం చేసుకునే పొలాలకు (ఖుద్కాష్ట్), రెగ్యులేషన్ 18 ప్రకారం వారి సొంత ఆస్తులకు మాత్రమే రక్షణ ఉంటుందని తెలిపింది. అయితే ఆ ఆస్తులు, పొలాలు తమవేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత హక్కును కోరుతున్న వ్యక్తులపైనే ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. మియాపూర్ భూముల విషయంలో అలాంటి ఆధారాలేవీ లేవని తెలిపింది. అతియత్ విచారణ చట్టం-1952 ప్రకారం జారీ చేసే 'మున్తఖబ్' లేదా 'వసికా' పత్రాలు.. జాగీర్ల రద్దుకు పరిహారంగా ప్రభుత్వం నుంచి ఒకేసారి అందే నష్టపరిహారం (కమ్యుటేషన్) కోసం మాత్రమే ఉపయోగపడతాయని పేర్కొంది. పూర్వ జాగీర్దారులు లేదా వారి వారసులు ఇప్పటికే ప్రభుత్వం నుంచి పరిహారం తీసుకున్నారు కాబట్టి ఆయా భూములపై ఎలాంటి యాజమాన్య హక్కులూ కోరడానికి వారికి ఏమాత్రం అర్హత లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం

విచారణ సందర్భంగా ఖైసరుద్దీన్ ఖాన్ వారసులు 'నోటి మాటగా ఇచ్చిన బహుమతి' (ఓరల్ గిఫ్ట్) ద్వారా తమకు భూములు వచ్చాయని వాదించగా, రహీమున్నిసా బేగం వారసులు తమకు వీలునామా, వేలం ద్వారా హక్కులు సంక్రమించాయని వాదించారు. మొయినుద్దౌలా భార్య వారసులు ఇవి 'జత్ జాగీర్' భూములని పేర్కొన్నారు. ఈ వాదనలన్నింటినీ సుప్రీంకోర్టు తిరస్కరించింది. కింది కోర్టుల్లో ప్రస్తావించని, నిరాధార అంశాలను ఇక్కడ కొత్తగా లేవనెత్తడం చెల్లదని తెలిపింది. 1949లోనే ఈ భూములు ప్రభుత్వ పరిధిలోకి వచ్చినప్పటికీ.. 1950-1953 మధ్య పహాణీలలో రహీమున్నిసా బేగం పేరును చేర్చడంపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎలాంటి ఆధారాలు, ఉత్తర్వులు లేకుం డా రెవెన్యూ రికార్డులలో పేర్లు నమోదు చేయ డం మోసపూరిత చర్య అని, అది చట్టరీత్యా చెల్లదని పేర్కొంది. ప్రభుత్వ భూములను కాజేయడానికి కొందరు వ్యక్తులు, అధికారులతో కుమ్మక్కై రికార్డులను సృష్టించారని, వీటికి చట్టబద్ధత ఉండదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అత్యంత విలువైన ప్రభుత్వ భూములను హస్తగతం చేసుకునేందుకు ప్రైవేటు వ్యక్తులు పక్కా కుట్ర చేశారని, వారి వాదనల్లో ఎలాంటి చట్టబద్ధత లేనందున, సానుభూతితో ఊరట కల్పించలేమని తెలిపింది. ఈ అంశంపై గతంలో హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం, ప్రత్యేక కోర్టులు ఇచ్చిన తీర్పులు సరిగ్గా ఉన్నాయని, వాటిలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. పిటిషనర్లు దాఖలు చేసిన అన్ని అప్పీళ్లను, మధ్యంతర పిటిషన్లను కొట్టివేస్తూ.. ఆ భూములపై సర్వహక్కులూ తెలంగాణ ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించింది.

కార్పొరేట్ వ్యవహారంపై సుప్రీం సీరియస్

వాటి అధ్యక్షులకు స్వయంప్రతిపత్తి ఇవ్వరేం?

ఈ అంశాన్ని ఎంతకాలం పెండింగ్‌లో పెడతారు?

కార్పొరేట్ వ్యవహారాల శాఖపై సుప్రీం సీరియస్



న్యూఢిల్లీ : నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునళ్లను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రి త్వ శాఖ అపహరించిందంటూ (హైజాక్) సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సిబ్బంది నియామ కాల విషయంలో ఎన్‌సీఎల్‌టీ (నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్), ఎన్‌సీఎల్‌ఏటీ (నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్) అధ్యక్షులకు పూర్తి అధికారాలు ఉండాలని అభిప్రాయపడింది. నియామక పరీక్షల నిర్వహణ కోసం యూపీఎస్‌సీ లేక ఎస్ఎస్‌సీ సహాయం తీసుకోవచ్చునని సూచించింది. "కాంట్రాక్టు ఉద్యోగుల పోకడలు మాకు తెలుసు. న్యాయ/ సాంకేతిక సభ్యులను వారు లక్ష్యపెట్టరు. ట్రైబ్యునళ్ల అధ్యక్షులకు స్వయంప్రతిపత్తి కల్పించడమే దీనికి పరిష్కారం. అయితే, కార్పొరేట్ వ్యవహారాల శాఖ దీనిపై నిర్ణయం తీసుకోదు. సుదీర్ఘకాలంగా ఈ అంశాన్ని పెండింగ్‌లో ఉంచేసింది. ట్రైబ్యునళ్లపై పూర్తి ఆధిక్యతను అది కోరుతుండటంతో, సమస్యలు తలెత్తుతున్నాయి" అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఎన్‌సీఎల్‌టీ , ఎన్‌సీఎల్‌ఏటీల్లో కాంట్రాక్టు ప్రాతిపదికగా పనిచేస్తున్న ఉ ద్యోగులు వేసిన పిటిషన్‌పై సీజేఐ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనల ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా వాదనలు వినిపించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రాత్రికి రాత్రే తొలగించకుండా, తగిన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. నవంబరు 1,2 తేదీల్లో ఉద్యోగాలు వదిలిపెట్టి పోవాలని, స్వతంత్ర ప్రైవేటు కంపెనీతో కొత్త నియామకాలు చేపడతా మని ఆ శాఖ చెప్పడం సరికాదన్నారు. నిబంధనలు, పత్రికలకు ఇచ్చిన ప్రకటనల ప్రకారం, తాత్కాలిక సిబ్బందిని క్రమబద్ధీకరించే వెసులుబాటు నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునళ్లకు ఉందని వాదించారు. అయితే, కాంట్రాక్టు ఉ ద్యోగుల విధానాన్ని తాను ఆమోదించబోనని సీజేఐ వ్యాఖ్యానించారు. బొంబా యిలో జరిగిన ఓ ఘటనలో కాంట్రాక్టు ఉద్యోగులు తమపై నమోదుచేసిన కేసు రిపోర్టు అసలు ప్రతిని, ఎఫ్ఐఆర్‌ని తీసుకుని పారిపోయారన్నారు. ట్రైబ్యున ళ్లలోని న్యాయ సభ్యులను కాంట్రాక్టు ఉద్యోగులు ఇబ్బందులకు గురి చేస్తుంటారని, కొన్ని విషయాల్లో సాంకేతిక సభ్యులు కూడా అతిక్రమణలకు పాల్పడుతుంటారన్నారు. "కాంట్రాక్టు ఉద్యోగులను పోనీయండి. సదరు కంపెనీ రద్దు కానీయండి. ట్రైబ్యునళ్ల అధ్యక్షులకు పూర్తి అధికారాలను కల్పించడానికి తక్షణం చర్యలు చేపట్టాలి" అని సీజేఐ స్పష్టం చేశారు.

హింసాత్మక నిరసనల్లో పాల్గొంటే ప్రభుత్వోద్యోగాలకు అనర్హులు

యూపీ ప్రభుత్వం కొత్త నిబంధనలు

రేప్, హత్య, పేపర్ లీకేజీలు,సైబర్ మోసాలకు పాల్పడినవారూ అర్హులు కాదని స్పష్టీకరణ



లఖ్‌నవూ : ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న నిరుద్యోగ యువకులు అత్యంత జాగ్రత్తగా మసలుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది! ఉ ద్యోగ నియామకాలకు సంబంధించి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వ్యక్తిగత ప్రవర్తన (క్యారెక్టర్ వెరిఫికేషన్) నిబంధనలను అత్యంత కఠినతరం చేస్తూ కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర పాలనలో మార్పు కోసం చోటుచేసుకునే ఆందోళనలు, నిరసనల్లో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ హింసాత్మక చర్యలకు పాల్పడితే సదరు యువతీయువకులకు సర్కారు కొలువు తలుపులు శాశ్వతంగా మూసుకుపోతాయని హెచ్చరించింది. ప్రస్తుత శాసన వ్యవస్థను హింసాత్మక పద్ధతుల ద్వారా మార్చడానికి లేదా అస్థిరపరచడానికి ప్రయత్నించే సంస్థల్లో సభ్యులుగా ఉన్న ఏ అభ్యర్థి కూడా ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులుకారని ఉత్తర్వుల్లో సర్కారు స్పష్టం చేసింది. అంతేనా, హత్య, దోపిడీ, అత్యాచారం, సైబర్ నేరాలు, మహిళల పట్ల అసభ్యప్రవర్తన, అవినీతి, తీవ్రవాద చర్యలు, ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్ష పత్రాల లీకేజీలకు పాల్పడిన వారిని, వ్యవస్థీకృత ముఠా (ఆర్గనైజ్డ్ సాల్వర్ గ్యాంగ్)లతో సంబంధాలు ఉన్న అభ్యర్థులను ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగాలకు శాశ్వతంగా అనర్హులుగా ప్రకటిస్తూ యోగి సర్కారు నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి అభ్యర్థుల క్యారెక్టర్ వెరిఫికేషన్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఇందుకు పోలీసులు.. అభ్యర్థుల సొంత జిల్లాల్లో, అలాగే వారు గత ఐదేళ్లలో ఒక సంవత్సరం కన్నా ఎక్కువ కాలం నివసించిన జిల్లాల్లో అభ్యర్థుల వివరాలన్నీ సేకరిస్తారు. క్యారెక్టర్ వెరిఫికేషన్ పూర్తికాకముందు ఉ ద్యోగంలోకి తీసుకున్నా దాన్ని తాత్కాలిక కొలువుగానే పరిగణిస్తారు. హింసాత్మక చర్యల తాలూకు కేసులను దాచిపెట్టినట్లు తేలితే వెంటనే ఉద్యోగ నియామకాన్ని రద్దు చేస్తారు. ఆ కారణంగా అభ్యర్థులు తమ పూర్తి వివరాలను నియామక దశలోనే వెల్లడించాల్సి ఉంటుంది.

ఎక్స్‌ప్రెస్‌వేలపై 120 కి.మీ వేగానికి నో ఫైన్

మరో 20శాతం వరకూ మినహాయింపు

ఈ మేరకు అధికారులకు ఆదేశాలిచ్చాం

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలోని ఎక్స్‌పట్‌ప్రవేలపై వేగ పరిమితులు, ట్రాఫిక్ చలాన్లపై కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. వాహనాలు ఎక్స్‌పట్‌ప్రవేలపై గంటకు 120 కిలోమీటర్ల వరకూ వేగంతో ప్రయాణించినా చలాన్లు వేయొద్దని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నిర్ణీత వేగం కంటే 20శాతం వరకూ ఎక్కువ వేగంతో వెళ్లినా మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే అంత కంటే ఎక్కువ వేగంతో వాహనాలను నడిపితే జరిమానాలు విధించాలని ఆదేశించామన్నారు. భారతీయ హైవేల భవిష్యత్తుపై సీఐఐ నిర్వహించిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ ఈ అధికారిక ఆదేశాలను వెల్లడించారు. ఢిల్లీ-ముంబై వంటి ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించే వాహనాల డ్రైవర్లకు జారీ అయ్యే అనవసర స్పీడ్‌ింగ్ నోటీసుల సమస్యను తగ్గించే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆయా ఎక్స్‌పట్‌ప్రవేలపై వేగ పరిమితి ప్రస్తుతం గంటకు 100-120 కిలోమీటర్ల మధ్య ఉంటుంది. "స్పీడ్ కారణంగా కొంత మంది నోటీసులు అందుకుంటున్నారు. గంటకు 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించే వారికి ఎలాంటి నోటీసులు జారీచేయవద్దని అ ధికారులను ఆదేశిం చాం. 120 కిలోమీటర్లకు మించి 20న్ దాటినా మినహాయిస్తున్నాం. అయితే అంతకంటే వేగం దాటితే.. చలాన్లు వేయాలని సూచించాం" అని తెలిపారు. దీని ప్రకారం 120 కిలోమీటర్ల వేగపరిమితి ఉన్న రహదారిపై గంటకు 144 కిలోమీటర్ల వేగం వరకూ చలాన్ల పడవు.

భూసేకరణకు ప్రతిపాదనలు

భూసేకరణ ప్రతిపాదనలు ఇవ్వండి: భట్టి

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలో నివాస భూమి లేని ఎస్సీ, ఎస్టీ పేదలకు ఇళ్ల స్థలాలు అందజేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకోసం అవసరమైన భూమిని సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి సచివాలయంలో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి మరింత ఊతమిచ్చేలా సబ్‌ప్లాన్ నిధులను సమర్థంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. వారి జీవన ప్రమాణాలు పెరిగేలా నిధుల వినియోగం ఉ ండాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్యుత్, గృహ నిర్మాణం, సామాజిక మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు వంటి కీలక రంగాల్లో అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. వ్యవసాయ భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత పథకాల నిబంధనలు అంగీకరించకపోతే.. వాటిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని సూచించారు. ఎస్సీ రైతులకు ప్రయోజనం చేకూర్చే మరిన్ని ప్రత్యేక పథకాల రూపకల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖ తన పరిధిలోని పథకాల కింద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎంత మేర ప్రయోజనాలు చేకూర్చాయనే వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. భూసేకరణకు జిల్లాల్లో 1,300 ఎకరాల ఖాళీ భూమి అందుబాటులో ఉందని అధికారులు వివరించగా... దానిని అవసరాలకు అనుగుణంగా వినియోగించే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలను అర్హులైన కుటుంబాలకు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

నాగపూర్‌లో బీజేపీకి ఝలక్

ఆర్ఎస్ఎస్ ఇలాకాలో కాంగ్రెస్ గెలుపు..

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం

మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి పైచేయి

5 స్థానాలకుగాను మూడు చోట్ల గెలుపు

రెండు సీట్లతో సరిపెట్టుకున్న ఎన్‌డీఏ

ముగిసిన 4 రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల

ఓట్ల లెక్కింపు.. ఎన్‌డీఏదే పైచేయి

28 స్థానాలకు గాను 16 చోట్ల గెలుపు

ముంబై : శాసనమండలి ఎన్నికల్లో కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను మట్టికరిపించి స్వీప్ చేశామన్న సంబరాల్లో ఉన్న బీజేపీకి.. మహారాష్ట్రలో షాక్ తగిలింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తోపాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇలాకా, ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్ అయిన నాగపూర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ ఓటమిపాలైంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి అభిజీత్ వంజరి 3,271 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి సుధాకర్ కోహలేపై గెలుపొందారు. మంగళవారం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు 40 గంటలపాటు కొనసాగగా.. గురువారం తెల్లవారుజామున ఫలితాన్ని ప్రకటించారు. కాగా, ఈ స్థానం నుంచి గతంలో నితిన్ గడ్కరీ ఏకంగా 24 ఏళ్లపాటు శాసనమండలి సభ్యుడిగా కొనసాగారు. 1994 నుంచి 2014 వరకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. తాజా ఓటమితో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బతగిలినట్లయింది. మొత్తంగా మహారాష్ట్రలో ఐదు స్థానాలకు ఎన్నికలు జరగగా.. కాంగ్రెస్ కూటమి మహావికాస్ అఘాడీ మూడింటిని గెలుచుకుంది. అధికార ఎన్‌డీఏకు రెండు స్థానాలు దక్కాయి. కాగా, బుధవారం ఓట్ల లెక్కింపు పూర్తికాక ముందే కాంగ్రెస్‌ను విమర్శిస్తూ ముఖ్యమంత్రి ఫడణవీస్ 'ఎక్స్'లో చేసిన ట్వీట్లను గురువారం డిలీట్ చేశారు. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఫడణవీస్ మరోసారి సావర్కర్ వారసత్వాన్ని కొనసాగించారని ఎద్దేవా చేసింది. ఇది ట్రైలర్ మాత్రమేనని, 2029లో మహారాష్ట్ర ప్రజలు అసలు సినిమా చూపిస్తారని 'ఎక్స్'లో పేర్కొంది.

మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారాణసీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని సమాజ్‌వాది పార్టీ గెలుచుకున్న విషయం తెలిసిందే. దీంతో మొత్తంగా నాలుగు రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 16 స్థానాల్లో గెలుపొందినా.. నాగపూర్, వారాణసీ ఫలితాలు బీజేపీకి ఇబ్బందికర పరిస్థితిని సృష్టించినట్లయింది. ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లో 11 స్థానాలకుగాను 6 చోట్ల బీజేపీ, 5 చోట్ల సమాజ్‌వాది పార్టీ గెలుపొందాయి. ఇక బిహార్‌లో ఎనిమిది చోట్ల ఎన్నికలు జరగగా.. బీజేపీ మూడు స్థానాలను, జేడీయూ, ఆర్జేడీ, జన్‌సురాజ్ పార్టీ ఒక్కొక్కటి చొప్పున గెలుచుకున్నాయి. రెండు చోట్ల స్వతంత్రులు గెలుపొందారు. కాగా, మహారాష్ట్రలో ఆరు స్థానాలకుగాను ఎన్‌సీపీ(ఎస్పీ)-2, బీజేపీ-1, కాంగ్రెస్-1, శివసేన-1 చొప్పున నెగ్గాయి. ఇక కర్ణాటకలో నాలుగు ఎమ్మెల్సీ స్థానాలకుగాను మూడు చోట్ల బీజేపీ, ఒక స్థానంలో జేడీఎస్ గెలుపొందాయి.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

పట్టభద్రుల ఓటు నమోదు తప్ప నిసరి

బీసీ మేధావులు, ఉద్యోగులు, యువత చొరవ చూపాలి

నవంబర్ 6తో ముగియనున్న ఓటరు నమోదు గడువు

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వర్గాల భాగస్వామ్యం పెరగాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉ మ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనున్న నేపథ్యంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బుధవారం నల్లగొండలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే మార్చిలో జరగనున్న వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో చక్రహరి రామరాజు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులకు ఎంతో ప్రాధాన్యత కలిగినవని పేర్కొన్నారు. బీసీ వర్గాలకు చెందిన న్యాయవాదులు, వైద్యులు, ఉద్యోగులు, ఉ పాధ్యాయులు, యువతీ యువకులు, విశ్రాంత ఉద్యోగులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బీసీల సమస్యల పరిష్కారానికి ఐక్యత అవసరం

ప్రస్తుత సమాజంలో బీసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోవడం లేదని రామరాజు అన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చి బీసీల జనాభాపై కచ్చితమైన లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ ఆశించిన స్పందన కనిపించడం లేదని అభిప్రాయపడ్డారు. బీసీల హక్కులు, సమస్యలపై తమ గళాన్ని వినిపించేందుకు ముందుగా పట్టభద్రుల ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని, ఎన్నికల సమయంలో తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, సీనియర్ ఉపాధ్యక్షులు కేశబోయిన శంకర్ ముదిరాజ్, కంది సూర్యనారాయణ, నాగులపల్లి శ్యాంసుందర్, పి. గోవర్ధన్ గౌడ్, కొల్లోజు పుల్లయ్య చారి, కాసోజు శంకరాచారి, వీఎన్ చారి, చొల్లేటి రమేష్, వాడపల్లి సాయిబాబా, జెల్లా ఆదినారాయణ, బొల్లెపల్లి సత్యనారాయణ రాజు, మోపురి ఆంజనేయులు, ఎల్లం రాజు, ఎస్. సుధాకర్, తవిడబోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

అంబటి అంజయ్య మృతి పట్ల ఎమ్మెల్యే వేముల వీరేశం సంతాపం



శాలిగౌరారం: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చేపల కాంట్రాక్టర్, బీఆర్ఎస్ నాయకుడు అంబటి అంజయ్య (65) మృతి పట్ల నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నకిరేకల్ ఆసుపత్రికి చేరుకుని భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. గురువారం సాయంత్రం ఇటుకులపహాడ్ గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్, మాజీ అధ్యక్షులు కట్టా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మామిడి సర్వయ్య, అక్కినేపల్లి శ్రీరాములు,శేషరాజుపల్లి వెంకన్న, చివుట సైదులు, నాయకులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కంఠమామహేశ్వర ఆలయ పునర్నిర్మాణ ఉత్సవాలు ప్రారంభం



శాలిగౌరారం : శాలిగౌరారం మండలంలోని తుడిమిడి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమామహేశ్వర ఆలయాన్ని పునర్నిర్మించేందుకు గౌడ కులస్థులు నడుం బిగించారు. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ప్రారంభించారు. పాత విగ్రహాలను పక్కకు తరలించి జలాభిషేకం నిర్వహించారు. తుడిమిడి గౌడ సంఘం ఆడపడుచులు పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. చాలా రోజులుగా శ్రీ కంఠమామహేశ్వర స్వామి పండుగ జరగకపోవడంతో కొత్తగా గుడి నిర్మించి పండుగ చేయాలని గౌడ సంఘం యువతీ యువకులు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. అందరి కోరికల మేరకు అంతా మంచిగా జరగాలని దేవునికి జలాభిషేకం చేసి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ బిక్కి ఉత్తరయ్య, సారకొల్ల గౌడ్, గడ్డం శ్రీరాములు, ముస్తాది దారి బండారు చంద్రశేఖర్ తో పాటు గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

ఫారం- 18 దరఖాస్తులను వెం టనే పరిష్కరించాలి

డూప్లికేట్ ఓట్లను తిరస్కరించాలి

అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీ సర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి



ప్రజా దీవెన, నల్లగొండ: వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం ఆయన నల్లగొండ కలెక్టర్ వరంగల్- ఖమ్మం- నల్గొండ ఆర్వో ఛాంబర్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాల ఈ ఆర్ వోలు, ఆర్డీవోలతో పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో నల్లగొండ జిల్లా ముందుండడం పట్ల జిల్లా కలెక్టర్ ఈ ఆర్ ఓలు,సిబ్బందిని అభినందించారు. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లోనూ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.దరఖాస్తుల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలని, ఓటరు నమోదు కై దరఖాస్తులు అందిన వెంటనే వాటిని క్షున్నంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. పట్టభద్రుల విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, మార్కుల మెమోలు, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, ఉద్యోగుల సర్టిఫికెట్లను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పరిశీలించాలని , అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. విశ్వవిద్యాలయాల ద్వారా జారీ చేసిన డిగ్రీ ధ్రువీకరణ పత్రాలు సైతం జాగ్రత్తగా పరిశీలించాలని చెప్పారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలని, డూప్లికేట్ ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం తిరస్కరించాలనిస్పష్టం చేశారు. బీఎల్ఓలు ఓటర్ల నివాస వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, విద్యార్హతల ధ్రువీకరణను సంబంధిత అధికారులు పరిశీలించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటర్లకు అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉ పాధ్యాయులకు వారి నివాస ప్రాంతాలకు సమీపంలోని పోలింగ్ కేంద్రాలను కేటాయించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. ఓటర్ల చిరునామా మార్పులకు సంబంధించిన దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాలోని వివరాలను, ఓటరు చీటీలను పరిశీలించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు.అలాగే, ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, జంబో బ్యాలెట్ బాక్సుల లభ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ జిల్లాలోనైనా సామగ్రి కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డిటిసిలోని కంప్యూటర్ కేంద్రంలో 20 కంప్యూటర్లను ఏర్పాటు చేసి, సిబ్బందితో రెండు షిఫ్టుల్లో రాత్రింబవళ్లు దరఖాస్తుల పరిశీలన చేస్తున్నట్లు వివరించారు. ఎంజీ యూనివర్సిటీ విద్యార్థుల సహకారం తీసుకుంటున్నామని, ఆర్డీఓ స్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఓటరు నమోదు సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి రెవి న్యూ అదనపు కలెక్టర్ జే శ్రీని వాస్, ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, ఉమ్మడి జిల్లాల ఈ ఆర్ ఓ లు ,(ఆర్డీవోలు),ఏ ఈ ఆర్ ఓ లు (తహసిల్దారులు),ఎన్నికల అధికారులు తదితరులు హాజ రయ్యారు.



ఎస్సీ, ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

అభివృద్ధి నిధులు సద్వినియోగం కావాలి

అర్హులందరికీ పథకాలపై అవ గాహన కల్పించాలి

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మె ల్యే వేముల వీరేశం ఆదేశం



ప్రజా దీవెన, నల్లగొండ: ఎస్సీ, ఎ స్టీ వర్గాల సామాజిక, ఆర్థిక అభి వృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న ప్రత్యేక అభివృద్ధి నిధులను సమ ర్థవంతంగా వినియోగించాలని ప్ర భుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆ దేశించారు. కేవలం నిధుల ఖర్చు కే పరిమితం కాకుండా, ఆయా వ ర్గాల ప్రజల ఆదాయం, ఆస్తులు, జీవన ప్రమాణాలు పెరిగేలా అభి వృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అన్ని శాఖల అ ధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నల్ల గొండ జిల్లా కలెక్టరేట్‌లో గురు వా రం వివిధ ప్రభుత్వ శాఖల అధి కారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ ప్రత్యేక అభి వృద్ధి నిధుల (రాజ కాణఖీ) విని యోగం, చేపట్టిన పనుల పురోగ తిని ఆయన సమీక్షించారు. ఆ యా వర్గాల ప్రజలకు నిధుల కే టాయింపు, వాటి ద్వారా చేపడు తున్న అభివృద్ధి పనులు, లబ్ధిదా రులకు కలిగే ప్రయోజనాలపై పూ ర్తి అవగాహన కల్పించాలని సూ చించారు.

ప్రతి నెలా సమీక్ష.. నిధుల విని యోగంపై నిరంతర పర్యవేక్షణ

ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి సం బంధించి ప్రతి శాఖ తన పరిధిలో అమలవుతున్న పథకాలు, కార్య క్రమాల వివరాలను అర్హులకు తె లియజేయాలని వేముల వీరేశం అన్నారు. నిధుల కేటాయింపు నుంచి పనుల అమలు వరకు ని రంతర పర్యవేక్షణ ఉండాలని, ప్ర తి నెలా సమీక్ష సమావేశాలు ని ర్వహించి పురోగతిని అంచనా వే యాలని ఆదేశించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఎ స్సీ, ఎస్టీ కమిషన్ ప్రతినిధులు, సంబంధిత మంత్రులు, ఎ మ్మెల్యే లతో నిర్వహించిన సమా వేశం లో ఈ వర్గాల అభివృద్ధిపై ప్ర త్యే కంగా చర్చించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షే మం, ఆర్థిక స్వావలంబన ప్రభు త్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నా రు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధా న్యం

ప్రజలకు నాణ్యమైన విద్య, మె రుగైన వైద్య సేవలు అందించాల న్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచే స్తోందని వేముల వీరేశం వివరిం చారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబి య్యం పంపిణీ, మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం, ఉచిత వి ద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తున్నట్లు తెలి పారు. యంగ్ ఇండియా స్కూ ళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థ ను మరింత బలోపేతం చేసేం దుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక పాఠ శాల ఏర్పాటు చేయాలనే ఆలో చనను విస్తరించి, ప్రతి మండలా నికి ఒక పాఠశాల ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమై న విద్య అందేలా అధికారులు ప్ర త్యేక శ్రద్ధ తీసుకోవాలని సూ చిం చారు. విద్య, వైద్య రంగాల్లో మె రుగైన సదుపాయాలు అందు బాటులోకి వస్తే ఆయా వర్గాల సామాజిక అభివృద్ధి మరింత వే గవంతమవుతుందని అన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమ త్తం గా ఉండాలి

ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జ లమట్టాలు తగ్గుతున్న నేపథ్యం లో నీటి వినియోగం, వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాల ని వేముల వీరేశం సూచించారు. గతంలో పలుమార్లు కరువు పరి స్థితులు ఏర్పడిన విషయాన్ని ప్ర స్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరారు.రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చ ర్యలు తీసుకోవాలని, ధాన్యం మార్కెట్లకు చేరకముందే పొలాల వద్ద కొనుగోలు చేస్తున్న వ్యాపా రుల వ్యవహారాలపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రైతు ల కు నష్టం కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచే యాలని స్పష్టం చేశారు. ఇరిగేషన్, వ్యవసాయం, వైద్య ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి కా ర్యక్రమాలను సమర్థవంతంగా అ మలు చేయడంతోపాటు, వాతా వరణ మార్పుల ప్రభావాన్ని దృ ష్టిలో ఉంచుకుని ముందస్తు ప్ర ణాళికలు సిద్ధం చేయాలని అధి కారులకు సూచించారు.ఈ స మావేశంలో జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్ వివిధ శాఖలకు సంబం ధించిన అంశాలు, అభివృద్ధి కా ర్యక్రమాల వివరాలను ప్రభుత్వ విప్‌కు వివరించారు. స్థానిక సం స్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రే మ్ కరణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శా ఖ డీడీ శశికళతో పాటు పలువు రు జిల్లా అధికారులు పాల్గొన్నా రు.



ఎన్హెచ్ఎం ఉద్యోగుల బోనం నిరసన





ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎన్హెచ్ఎం ఉద్యోగులు వినూత్నంగా బోనమెత్తి నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేప ట్టిన నిరవధిక సమ్మె గురు వారానికి 17వ రోజుకు చేరుకోవ డంతో ఉద్యోగులు బోనాలు సమర్పించి తమ నిరసనను వ్యక్తం చేశారు. అమ్మ వారికి బోనాలు సమర్పించి, తమ సమస్యలు త్వరగా పరిష్కా రమయ్యేలా చూడాలని వేడుకు న్నారు.ఈ సందర్భంగా ఎన్హెచ్ఎం మైక్రోబ యాలజిస్ట్ ఉపేందర్, డాక్టర్ ప్రియాంక మాట్లా డుతూ ఎన్హెచ్ఎం ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం ఉద్యోగులు, ఆడియాలజిస్టులు గాలి రాంబాబు, అనిల్, సంతోష్,డాక్టర్ వెంకటేశం, దయానందం, తరాల సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక, మల్లికార్జున్, నర్సింగ్ ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రూ.22 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గ్రామపాలనా అధికారి

రెవెన్యూ రికార్డుల్లో పేరు సవరణకు లంచం డిమాండ్

రెడ్హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

ప్రజా దీవెన, మంచిర్యాల: ప్రభు త్వ కార్యాలయాల్లో లంచం డి మాండ్ చేసే అధికారులపై అవినీ తి నిరోధక శాఖ (ఏసీబీ) కొరడా ఝళిపిస్తోంది. ఈ క్రమంలో మం చిర్యాల జిల్లా మోసం గ్రామానికి చెందిన గ్రామ పాలనా అధికారి (జీపీఓ) డి. శ్రీనివాస్ రూ.22 వే ల లంచం తీసుకుంటూ ఏసీబీ అ ధికారులకు పట్టుబడ్డారు.2026 అక్టోబర్ 29న ఈ ఘటన చోటు చేసుకుంది. ఫిర్యాదుదారుని తం డ్రి పేరును రెవెన్యూ రికార్డుల్లో స రిచేసి, ఆ విషయంపై ఉన్నతా ధి కారులకు నివేదిక సమర్పించేం దుకు జీపీఓ రూ.22,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధి కారులు వెల్లడించారు. ఈ ప్రక్రి య పూర్తయితే ఫిర్యాదుదారు డు, ఆయన సోదరుడు తమ వ్య వసాయ భూమికి సంబంధించి వారసత్వ హక్కులు పొందేం దు కు అవకాశం ఉండేది.



ఈ నేపథ్యంలో లంచం తీసుకుం టున్న సమయంలో ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడి చేసి, శ్రీని వా స్ను రెడ్హ్యాండెడ్గా పట్టుకు న్నారు. ఆయన కార్యాలయంలో లంచంగా స్వీకరించిన రూ.22,0 00 నగదును స్వాధీనం చేసుకు న్నారు.తన అధికారిక హోదాను దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ పనిని అనుకూలంగా చేసేందుకు లంచం డిమాండ్ చేసి స్వీకరించి నట్లు ఏసీబీ పేర్కొంది. నిందితు డిని అరెస్టు చేసి, కరీంనగర్లోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఎదుట జ్యుడీషి యల్ రిమాండ్ నిమిత్తం హాజరు పరిచేందుకు అధికారులు చర్య లు చేపట్టారు. ఈ కేసులో తదు పరి విచారణ కొనసాగుతోంది. ఫిర్యాదుదారుని భద్రత దృష్ట్యా ఆయన వివరాలను ఏసీబీ గో ప్యంగా ఉంచింది.

లంచం అడిగితే 1064కు ఫిర్యా దు చేయండి

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు నిర్భయంగా తెలంగాణ ఏసీబీని సంప్రదించాలని అధికారులు సూచించారు.టోల్ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ 94404461 06, ఫేస్బుక్ Telangana ACB ఎక్స్ (ట్విట్టర్) @Telangana ACB లతో పాటు అలాగే ప్ర భుత్వ కార్యాలయాలు, ప్రధాన ప్ర హిరంగ ప్రదేశాల్లో అందుబాటు లో ఉన్న ఏసీబీ క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవ చ్చు. ఫిర్యాదుదారుల పేర్లు, వ్య క్తిగత వివరాలను గోప్యంగా ఉం చుతామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

చెత్తకుప్ప నీడలో మగ్గుతున్న బతుకులు...

జవహర్నగర్ డంపింగ్ యార్డును తొలగించాలి... ఈటల రాజేందర్.

ప్రజా దీవెన,జవహర్ నగర్ : జవహర్నగర్ డంపింగ్ యార్డ్ను ఎత్తివేయాలని పాదయాత్ర ప్రారంభించారు ఈటల రాజేందర్ గురువారం చీర్యాలలో మధ్యాహ్న సమయంలో భోజనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేవలం చెత్త కుప్ప కాదు.. వేల కుటుంబాల బతుకులను మింగేస్తున్న విషాదారణ్యం! జవహర్నగర్ డంపింగ్ యార్డు చుట్టూ నివసిస్తున్న పేదలు రోజూ మురికి, దుర్వాసన, రోగాల మధ్య బతుకులు ఈడుస్తున్నారని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. 30 గజాల ఇళ్లలో కష్టజీవనం సాగిస్తూ, రోజంతా చెత్త సేకరించి అమ్ముకునే వారిని పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కొందరికి ఆధార్ కార్డులు కూడా లేవని, వారి పరిస్థితి దయనీయంగా ఉందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డు ప్రభావంతో సమీపంలోని చెరువులు, భూగర్భ జలాలు కలుషితమయ్యాయని, బోరు నీటితో స్నానం చేస్తే చర్మవ్యాధులు వస్తున్నాయని ఆరోపించారు. తినే అన్నం వండిన గంటలోపే పాడైపోతోందని, అన్నం వండితే



పచ్చగా మారుతుందని పేర్కొన్నారు సుమారు 30 కిలోమీటర్ల పరిధిలోని చెరువుల నీరు కూడా విషపూ రితమైందని అలాంటి అలాంటి భూగర్భ జలాలు విషతు ల్యం..పొలాలు కాలుష్యానికి గురైతే, రాబోయే తరాలకు మనం ఇచ్చే ఆస్తి ఇదేనా? అని మండిపడ్డారుహోప్రజల ఆరోగ్యం, పర్యావరణం ప్రమాదంలో పడితే చూస్తూ ఊరు కోలేం. ఢిల్లీలోని 12 లక్షల వాహనాలు తిరిగితే వచ్చే కాలు ష్యం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ నుండి వచ్చే గాలితో అంత ప్రభావంఉంటుంది. చెత్త సేకరించి బతుకుతున్న పేదలకు కనీసము ఆరోగ్యం లేదు. వారి కన్నీటి చుక్కలకు ప్రభుత్వం సమాధనం చెప్పాలి జవహర్నగర్ డంపింగ్ యార్డును తొలగించి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి అని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

ఢిల్లీ కాంగ్రెస్ మహా ర్యాలీకి భారీగా నల్లగొండ కాంగ్రెస్ శ్రేణులు

నవంబర్ 1న రాంలీలా మైదా నంలో ఇండియా కూటమి మహా ర్యాలీ

డీసీసీ అధ్యక్షుడు పున్నకైలాష్ నేత

ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న మహా ర్యాలీకి నల్గొండ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. జిల్లా నుంచి సుమారు 1,500 మంది నాయకులు, కార్యకర్తలు ఈ ర్యా లీలో పాల్గొనేందుకు బయ లు దేరారు.నల్గొండ నియోజకవ ర్గానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జిల్లా డెలిగేట్లు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ ప్రతిని ధులు, వివిధ అనుబంధ సం ఘాల నాయకులు, కార్యకర్తలు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా బస్సుకు నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కైలాష్ నేత మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ల చేతిలో కీలుబొమ్మగా మారిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ను పదవి నుంచి తొలగించే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను



కాపాడేందుకు రాహుల్ గాంధీ నిరంతరం ఉ ద్యమిస్తున్నారని, ఆయన పోరాటానికి కోట్లాది మంది ప్రజలు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం ఢిల్లీలో జరిగే మహా ర్యాలీ కీలక వేదికగా నిలవనుందని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ర్యాలీ విజయవంతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీ వెళ్లకుండా మోదీ ప్రభుత్వం దురుద్దేశంతో రైలు అనుమతిని రద్దు చేసిందని ఆయన ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, గుర్రంపోడు మండల అధ్యక్షుడు బొమ్ము శ్రీనివాస్, సర్దార్ నాయక్, పరమేష్, పడగల చందు, లోడంగి మహేష్, వెంకట్, శేఖర్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఇంద్రవెల్లి సభను విజయ వంతం చేయాలి

పార్టీ శ్రేణులకు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కుందూరు దేవేందర్ రెడ్డి పిలుపు



ప్రజా దీవెన, సూర్యాపేట: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో శుక్రవారం నిర్వహించనున్న తెలంగాణ రక్షణ సేన పార్టీ 'పాంచజన్య' బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కుందూరు దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పార్టీ శ్రేణులకు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ బహిరంగ సభకు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పార్టీ అధినాయకత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అలాగే రాబోయే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీ చేసి విజయభేరి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ భవిష్యత్ రాజకీయ ప్రస్థానానికి ఈ సభ కీలక వేదికగా నిలవనుందని అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఇంద్రవెల్లికి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కుందూరు దేవేందర్ రెడ్డి కోరారు.

హైదరాబాద్లో రేషన్ బియ్యం అక్రమ దందా కలకలం

రేషన్ బియ్యానికి పాలిష్,కార్పొరేట్ బ్రాండ్ల పేరుతో విక్రయం



ప్రజా దీవెన,హైదరాబాద్: హైదరాబాద్లో రేషన్ బియ్యం అక్రమ విక్రయాల వ్యవహారం కలకలం రే పుతోంది. పేదలకు పంపిణీ చే యాల్సిన రేషన్ బియ్యాన్ని కొం దరు అక్రమ వ్యాపారులు సేక రించి, పాలిష్ చేసి, కార్పొరేట్ బ్రాండ్ల పేర్లతో బయట మార్కెట్లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వె లుగులోకి వచ్చాయి. ఈ వ్యవ హారంపై పౌరసరఫరాల శాఖ అ ధికారులు అప్రమత్తమయ్యారు.

కర్మన్ఘాట్లో అధికారుల మెరు పు దాడులు

రేషన్ బియ్యం అక్రమ దందాపై చర్యలకు దిగిన సివిల్ సప్లయ్స్, విజిలెన్స్ అధికారులు హైదరాబా ద్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలం లో తనిఖీలు చేపట్టారు. ము ఖ్యంగా కర్మన్ఘాట్ పరిధిలోని రైస్ డిపోలపై దాడులు నిర్వహి స్తూ బియ్యం నిల్వలు, విక్రయాల తీరును పరిశీలిస్తున్నారు.

పాలిష్ చేసి.. బ్రాండెడ్ బియ్యం గా మార్కెట్లోకి

రేషన్ బియ్యాన్ని సేకరించి, మి ల్లుల్లో పాలిష్ చేయించి, సన్న బి య్యంగా మార్చి, ప్రముఖ కంపెనీ ల బ్రాండ్ల పేర్లతో మార్కెట్లో విక్ర యిస్తున్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఈ బియ్యాన్ని బహి రంగ మార్కెట్లో కిలో రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయి స్తున్నట్లు సమాచారం.

అక్రమ దందా వెనుక ఎవరున్నా రు

పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదా రి పడుతున్న తీరుపై అధికారుల తనిఖీలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. ఈ అక్రమ వ్యాపారం లో ఎవరెవరి పాత్ర ఉంది? ఎంత మొత్తంలో బియ్యం పక్కదారి ప ట్టింది? బ్రాండెడ్ ప్యాకింగ్ వెనుక ఉన్న సంస్థలు ఎవరు? అనే అం శాలపై దర్యాప్తుతో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అధికారుల తని ఖీల్లో వెలుగుచూసే వివరాలు, స్వాధీనం చేసుకున్న బియ్యం ని ల్వలు, బాధ్యులపై తీసుకునే చ ర్యలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై విషాదం, సాఫ్ట్వేర్ ఇంజినీర్ అదృశ్యం

యువకుడు చెరువులోకి దూకినట్లు సమాచారం.. గాలింపు చర్యలు ముమ్మరం

ప్రజా దీవెన, హైదరాబాద్: హైదరాబాద్లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం దుర్గం చెరువు కేబుల్ బ్రి డ్జి వద్ద విషాదకర ఘటన చోటు చేసుకుంది. విహారానికి వచ్చిన ఓ యువ సాఫ్ట్వేర్ ఇంజినీర్ చె రువులోకి దూకినట్లు ప్రత్యక్ష సా క్షులు తెలపడంతో కలకలం రేగిం ది. యువకుడి ఆచూకీ కోసం స హాయక బృందాలు గాలింపు చ ర్యలు కొనసాగిస్తున్నాయి.

స్నేహితులను కలిసిన అనంత రం ఘటన

ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నానికి చెందిన రాజేష్ (25) హైదరాబా ద్లోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్వే ర్ ఇంజినీర్గా పనిచేస్తున్నాడు. నాచారం ప్రాంతంలోని ఓ హాస్టల్ లో ఉంటూ విధులు నిర్వహిస్తు న్నాడు. ఈ క్రమంలో మాదాపూ ర్ అయ్యప్ప సొసైటీలో నివసించే తన స్నేహితులను కలిసేందుకు వెళ్లాడు. అనంతరం దుర్గం చెరు వు కేబుల్ బ్రిడ్జిని సందర్శించా డు.బ్రిడ్జిపై నడుచుకుంటూ వెళ్తు న్న రాజేష్ ఒక్కసారిగా చెరువు లోకి దూకినట్లు అక్కడున్న ప ర్యాటకులు గుర్తించారు. ఈ ఘ టనతో దిగ్భ్రాంతికి గురైన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందిం చారు.

రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ ఎఫ్ బృందాలు

సమాచారం అందుకున్న మాదా పూర్ పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. రాజేష్ ఆచూకీ కోసం జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), విపత్తు స్పందన దళం (డీఆర్ఎఫ్) సి బ్బంది రంగంలోకి దిగారు. బోట్ల సాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు.

కారణాలపై పోలీసుల దర్యాప్తు

రాజేష్ ఈ నిర్ణయం తీసుకోవడా నికి గల కారణాలు ఇంకా తెలి యరాలేదు. పని ఒత్తిడి లేదా వ్య క్తిగత సమస్యలు ఏమైనా ఉన్నా యా అనే కోణాల్లో పోలీసులు వి చారణ జరుపుతున్నారు. రాజేష్ సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఫోన్ కాల్ డేటా, సీసీటీవీ దృశ్యా లను పరిశీలిస్తూ ఘటనకు సం బంధించిన వివరాలను సేకరిస్తు న్నారు.

4-0 కోసం టీమిండియా గురి

కుల్దీప్, వరుణ్‌కు ఛాన్స్?
న్యూజిలాండ్‌కు మరో షాక్ తప్పదా!
సిరీస్ ఇప్పటికే భారత్ కైవసం
3-0తో తిరుగులేని ఆధిక్యం
నాలుగో టీ20లో గెలిస్తే భారత్ ఆధిక్యం 4-0కు
కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తికి అవకాశం దక్కే ఛాన్స్
35 బంతుల్లో సెంచరీ చేసిన అభిషేక్ శర్మపై అందరి దృష్టి
ఈడెన్ పార్క్‌లో ప్రేక్షకుల హాజరు కొత్త రికార్డు సృష్టించే అవకాశం



న్యూజిలాండ్ గడ్డపై భారత క్రికెట్ జట్టు మరో విజయానికి సిద్ధమైంది. ఇప్పటికే ఐదు టీ20ల సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకున్న టీమిండియా.. రేపు ఆక్లాండ్‌లో జరిగే నాలుగో టీ20లోనూ గెలిచి ఆధిక్యాన్ని 4-0కు పెంచాలని పట్టుదలగా ఉంది. మరోవైపు వరుస పరాజయాలతో సతమతమవుతున్న న్యూజిలాండ్.. సత్తా చాటాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలుపుతో పాటు జట్టులోని రిజర్వ్ ఆటగాళ్లకు అవకాశాలు దక్కుతాయా? అనే ఆసక్తి కూడా నెలకొంది.

కుల్దీప్, వరుణ్‌కు అవకాశం దక్కేనా?

సిరీస్ ఇప్పటికే భారత్ చేతిలోకి రావడంతో తుది జట్టులో ప్రయోగాలు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తికి అవకాశం కల్పించే అంశాన్ని టీమ్ మేనేజ్‌మెంట్ పరిశీలించవచ్చు. బ్యాటింగ్‌ను ఎనిమిదో స్థానం వరకు బలోపేతం చేస్తూ భారత్ ఆడుతున్న విధానం ఇప్పటివరకు మంచి ఫలితాలనే ఇచ్చింది. అయితే నాలుగో టీ20లో అక్షర్ పటేల్ లేదా అద్భుత ఫామ్‌లో ఉన్న నమన్ ధీర్‌కు విశ్రాంతినిస్తే.. కుల్దీప్ లేదా వరుణ్ తుది జట్టులోకి వచ్చే అవకాశముంది.

న్యూజిలాండ్‌పై కుల్దీప్ రికార్డు కూడా అతడికి అనుకూలంగా ఉంది. ముఖ్యంగా గ్లెన్ ఫిలిప్స్‌ను ఐదు ఇన్నింగ్స్‌ల్లో నాలుగుసార్లు అవుట్ చేశాడు. అక్షర్ కూడా ఫిలిప్స్‌ను ఐదుసార్లు పెవిలియన్‌కు పంపాడు. దీంతో భారత స్పిన్నర్ల ఎంపిక ఈ మ్యాచ్‌లో ఆసక్తికరంగా మారింది.

ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లు ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతున్నారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ విధ్వంసకర ఫామ్‌లో ఉన్నాడు. వెల్లింగ్టన్‌లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ సాధించి న్యూజిలాండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అతడికిది నాలుగో సెంచరీ. టీ20 క్రికెట్లో అతడికి 11వ శతకం కాగా, భారత బ్యాటర్లలో టీ20ల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా నిలిచాడు.

2025 నుంచి టీ20ల్లో అభిషేక్ 200.6 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు సాధిస్తుండటం అతడి దూకుడుకు నిదర్శనం. న్యూజిలాండ్ బౌలర్లు జాకబ్ డఫీ, కైల్ జేమీసన్‌పై కూడా అతడు భారీ స్ట్రైక్‌రేట్లతో పరుగులు చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ గాయం నుంచి కోలుకోకపోతే వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం దక్కవచ్చు. అభిషేక్‌తో కలిసి అతడు ఎలా ఆడతాడన్నది అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది.

గాయాలతో న్యూజిలాండ్‌కు కష్టాలు

భారత్‌ను నిలువరించడంలో న్యూజిలాండ్ బౌలర్లు విఫలమవుతున్నారు. ఇప్పటికే హెన్రీ అందుబాటులో లేకపోగా, కాలి కండరాల గాయంతో లాకీ ఫెర్గూసన్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వెల్లింగ్టన్‌లో పవర్‌ప్లేలోనే భారత్ రికార్డు స్థాయిలో 118 పరుగులు సాధించడం కివీస్ బౌలింగ్ వైఫల్యాన్ని స్పష్టం చేసింది.

కెప్టెన్ మిచెల్ శాంట్నర్ బంతితో రాణిస్తున్నా.. మిగతా బౌలర్ల నుంచి తగిన సహకారం లభించడం లేదు. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ బ్యాటర్లకు అనుకూలంగా ఉండటంతో భారత బ్యాటింగ్‌ను కట్టడి చేయడం కివీస్‌కు పెద్ద సవాలే.

ఈడెన్ పార్క్‌లో ప్రేక్షకుల రికార్డు!

ఈ మ్యాచ్‌కు దాదాపు 40 వేల మంది ప్రేక్షకులు హాజరవుతారని అంచనా. న్యూజిలాండ్‌లో ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌కు ఇదే అత్యధిక ప్రేక్షకుల హాజరుగా నిలిచే అవకాశం ఉంది. 2019లో ఇదే వేదికపై భారత్ పురుషుల, మహిళల జట్ల మ్యాచ్‌లకు కలిపి నమోదైన 36,523 మంది హాజరు రికార్డును ఈసారి అధిగమించే అవకాశం ఉంది.

టీ20ల్లో న్యూజిలాండ్‌పై భారత్ ఇప్పటివరకు 34 మ్యాచ్‌లు ఆడగా 22 విజయాలు సాధించింది. కివీస్‌పై వరుస విజయాలతో దూసుకెళ్తున్న భారత్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిస్తే తమ ఆధిపత్యాన్ని మరింత పెంచుకుంటుంది.

మ్యాచ్ వివరాలు

సమయం: మధ్యాహ్నం 12:30 గంటలకు
వేదిక: ఈడెన్ పార్క్, ఆక్లాండ్
ప్రత్యక్ష ప్రసారం: సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్
లైవ్ స్ట్రీమింగ్: సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్

అత్యంత విలువైన ఐపీఎల్ ఫ్రాంచైజీగా ముంబై

ప్రతి ఫ్రాంచైజీ విలువ రూ.14,000 కోట్లకు పైనే!

ప్రపంచ క్రీడా యవనికపై ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. తాజాగా స్పోర్టికో నివేదిక ప్రకారం, ముంబై ఇండియన్స్ (ఎంఐ) ఫ్రాంచైజీ 2.1 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 20,008 కోట్లు) అద్భుతమైన విలువతో ప్రపంచంలోనే అత్యంత విలువైన ఐపీఎల్ జట్టుగా అగ్రస్థానంలో నిలిచింది. ఈ నివేదిక ప్రకారం.. ఐపీఎల్‌లోని ప్రతి ఫ్రాంచైజీ విలువ ఇప్పుడు కనీసం 1.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 14,292 కోట్లు) మార్కును దాటడం విశేషం. విలువ పరంగా ముంబై ఇండియన్స్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 1.85 బిలియన్ డాలర్లతో (రూ. 17,626 కోట్లు) రెండో స్థానంలో, చెన్నై సూపర్ కింగ్స్ 1.75 బిలియన్ డాలర్లతో (రూ. 16,674 కోట్లు) మూడో స్థానంలో నిలిచాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ 1.73 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో ఉండగా, ఢిల్లీ క్యాపిటల్స్ 1.7 బిలియన్ డాలర్లతో లీగ్ సగటు విలువకు సమానంగా ఉంది. మిగతా జట్లలో రాజస్థాన్ రాయల్స్ (1.65 బిలియన్ డాలర్లు), సన్‌రైజర్స్ హైదరాబాద్ (1.62 బిలియన్ డాలర్లు), గుజరాత్ టైటాన్స్ (1.58 బిలియన్ డాలర్లు), పంజాబ్ కింగ్స్ (1.53 బిలియన్ డాలర్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2008లో ఐపీఎల్ ప్రారంభమైన నాటి నుంచి ఫ్రాంచైజీల విలువలో అసాధారణ వృద్ధి నమోదైంది. గత 18 ఏళ్లలో లీగ్ ఫ్రాంచైజీల విలువ ఏకంగా 1,800% పెరిగింది. ఇదే సమయంలో అమెరికాకు చెందిన ప్రముఖ స్పోర్ట్స్ లీగ్‌లైన ఎన్ఎఫ్ఎల్ (800%), ఎన్‌బీఏ (1700% లోపు) వృద్ధి రేటు కంటే ఇది చాలా ఎక్కువ కావడం విశేషం. ముంబై ఇండియన్స్ విలువ కొన్ని నార్త్ అమెరికన్ స్పోర్ట్స్ ఫ్రాంచైజీలైన డెట్రాయిట్ టైగర్స్, వాంకోవర్ కానక్స్ కంటే అధికంగా ఉండటం ఐపీఎల్ బ్రాండ్ బలాన్ని సూచిస్తోంది.

ఫ్రాంచైజీలకు ఆదాయం ఎలా వస్తుంది?

ఐపీఎల్ జట్లకు ప్రధాన ఆదాయ వనరు బీసీసీఐ నుంచి వచ్చే సెంట్రల్ రెవెన్యూ పూల్. ముఖ్యంగా బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ మీడియా హక్కుల ద్వారా బీసీసీఐకి భారీ ఆదాయం సమకూరుతుంది. ఇందులో సగం వాటాను బోర్డు ఉంచుకుని, మిగిలిన మొత్తంలో దాదాపు 90% అన్ని ఫ్రాంచైజీలకు సమానంగా పంచుతుంది. మరో 10% జట్ల ప్రదర్శన ఆధారంగా లభిస్తుంది. దీని ద్వారా ప్రతి ఫ్రాంచైజీకి ఏటా సుమారు 50-55 మిలియన్ డాలర్లు (రూ. 476 కోట్ల నుంచి రూ. 523 కోట్ల వరకు) అందుతాయి.

ఇది కాకుండా టికెట్ల అమ్మకాలు, స్పాన్సర్‌షిప్‌లు, వాణిజ్య భాగస్వామ్యాల ద్వారా కూడా జట్లు అదనపు ఆదాయాన్ని పొందుతాయి. వేలంలో ఆటగాళ్ల జీతాలపై పరిమితులు ఉండటం, నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉండటంతో ఫ్రాంచైజీలు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. కొన్ని జట్ల లాభాల మార్జిన్ 30% దాటుతుండటంతో ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులుగా మారాయి.

ముంబై ఇండియన్స్‌లో భారీ ప్రక్షాళన

కోచింగ్ బృందం నుంచి మలింగ ఔట్!

ఐపీఎల్ చరిత్రలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ (వీ×), తమ కోచింగ్ సిబ్బందిలో భారీ మార్పులు చేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. బౌలింగ్ కోచ్‌లైన లసిత్ మలింగ, పరాస్ మాంబ్రేతో పాటు ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హాప్‌కిన్‌సన్ జట్టును వీడుతున్నట్లు తెలిపింది. మహేల జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ముంబై ఇండియన్స్ చరిత్రలో అత్యంత ఐకానిక్ ఆటగాళ్లలో ఒకరిగా గుర్తింపు పొందిన మలింగ నిష్క్రమణతో ఒక శకం ముగిసినట్లయింది. శ్రీలంకకు చెందిన ఈ దిగ్గజ ఫాస్ట్ బౌలర్, ముంబై నాలుగుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలవడంలో, 2011లో ఛాంపియన్స్ లీగ్ టీ20 విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆటగాడిగా రిటైర్ అయ్యాక, 2018లో జట్టుకు మెంటార్‌గా సేవలందించాడు. తొమ్మిదేళ్ల పాటు బౌలింగ్ కోచ్‌గా ఉన్న షేన్ బాండ్ స్థానంలో, 2024 ఐపీఎల్ సీజన్‌కు ముందు ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా మలింగ తిరిగి జట్టులోకి వచ్చాడు. ఈ మధ్యలో రెండేళ్ల పాటు రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కూడా కోచ్‌గా పనిచేశాడు. ఇక, టీమిండియా మాజీ పేసర్ పరాస్ మాంబ్రే రెండు విడతల్లో ముంబై ఇండియన్స్‌కు సేవలందించాడు. నవంబర్ 2021 నుంచి జులై 2024 వరకు భారత జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించి, టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. ఇంగ్లండ్ మాజీ ఫీల్డింగ్ కోచ్ అయిన కార్ల్ హాప్‌కిన్‌సన్ 2025 సీజన్‌కు ముందు జట్టుతో కలిశాడు. ఈ సందర్భంగా ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. "జట్టుకు, ముంబై ఇండియన్స్ కుటుంబానికి లసిత్, పరాస్, కార్ల్ అందించిన సేవలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. వారి భవిష్యత్ ప్రయత్నాల్లో విజయం సాధించాలని కోరుకుంటున్నాం" అని పేర్కొంది.



డబ్ల్యూపీఎల్ వేలంలో సోఫీ, కిరణ్ నవ్గిరేపై కాసుల వర్షం



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2027 సీజన్ కోసం ఆటగాళ్ల వేలం కొచ్చిలో బుధవారం ముగిసింది. ఈ వేలంలో ఐదు ఫ్రాంచైజీలు కలిసి మొత్తం 26 మంది క్రీడాకారిణులను కొనుగోలు చేశాయి. రాబోయే ఐదో ఎడిషన్ కోసం అన్ని జట్లు తమ పూర్తి స్క్వాడ్‌లను ఖరారు చేసుకున్నాయి. ఈ వేలంలో ఆస్ట్రేలియా కెప్టెన్ సోఫీ మోలినెక్స్ అత్యధిక ధర పలికింది. ఆమెను యూపీ వారియర్జ్ జట్టు ఏకంగా రూ. 1.10 కోట్లకు కొనుగోలు చేసింది. మరోవైపు భారత బ్యాటర్ కిరణ్ నవ్గిరే అత్యధిక ధర పొందిన భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఆమెను ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 75 లక్షలకు సొంతం చేసుకుంది.

వేలం ప్రక్రియ ముగియడంతో ఐదు జట్లు రాబోయే సీజన్‌కు పటిష్ఠమైన స్క్వాడ్‌లతో సిద్ధమయ్యాయి. ఆయా జట్ల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ముంబై ఇండియన్స్: హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), నాట్ స్కివర్-బ్రంట్, హేలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, అమేలియా కెర్, షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్, రహిలా ఫిర్దౌస్, నికోలా క్యారీ, వైష్ణవి శర్మ, తారా నోరిస్, దిశా కసత్, భారతీ రావల్, లతికా ఇనామ్‌దార్, అక్షిత భగర్, శ్వేతా సెహ్రావత్, సానికా చాల్కే.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: స్మృతి మంధాన(కెప్టెన్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఎల్లీస్ పెర్రీ, లారెన్ బెల్, పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, నడిన్ డి క్లర్క్, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, జార్జియా వోల్, జెస్ జొనాస్సెన్, తేజల్ హసబ్నిస్, సయాలీ సత్ఘరే, క్లో ట్రయాన్, ప్రేమ రావత్, వ్రిందా దినేష్, కుమార్ ప్రత్యూష.

ఢిల్లీ క్యాపిటల్స్: జెమీమా రోడ్రిగ్స్ (కెప్టెన్), షఫాలీ వర్మ, మరిజాన్నే కాప్, నికి ప్రసాద్, లారా వోల్వార్ట్, చినెల్ హెన్రీ, శ్రీ చరణి, దీయా యాదవ్, మమత మడివాల, నందిని శర్మ, లూసీ హామిల్టన్, మిన్ను మణి, అన్నాబెల్ సదర్లాండ్, కిరణ్ నవ్గిరే, ఉమా ఛెత్రి, కిర్టీ గోర్డాన్, నజ్మా ఖాన్.

యూపీ వారియర్జ్: మెగ్ లానింగ్ (కెప్టెన్), దీప్తి శర్మ, సోఫీ ఎక్లెస్టోన్, ఫోబీ లిచ్‌ఫీల్డ్, హర్లీన్ డియోల్, క్రాంతి గౌడ్, శిఖా పాండే, శిప్రా గిరి, సిమ్రాన్ షేక్, ప్రతికా రావల్, సోఫీ మోలినెక్స్, గ్రేస్ హారిస్, సుష్మా వర్మ (వికెట్ కీపర్), స్నేహ్ రాణా, సహానా పవార్, మనాలి దక్షిణి, కాథ్రిన్ బ్రైస్, ఆశా శోభన.

గుజరాత్ జెయింట్స్: ఆష్లీ గార్డనర్(కెప్టెన్), బెత్ మూనీ, సోఫీ డివైన్, రేణుకా సింగ్ ఠాకూర్, భారతీ ఫుల్మాలి, కశ్వీ గౌతమ్, కనికా అహూజా, తనుజా కన్వర్, జార్జియా వేర్‌హామ్, అనుష్క శర్మ, హ్యాపీ కుమారి, కిమ్ గార్త్, యస్తికా భాటియా, రాజేశ్వరి గైక్వాడ్, జింటిమణి కలిత, జి. కమలిని, ఓర్లా ప్రెండర్‌గాస్ట్, సమైరా రాఘవ్.



పెద్ది సినిమా వివాదం..
జాన్వీ కపూర్ కీలక నిర్ణయం

రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా పెద్ది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ సినిమా విషయంలో గతంలో ఆమె పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వివాదంపై జాన్వీ స్పందించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన తప్పును అంగీకరిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. జాన్వీ కపూర్ ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినిమాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. తెలుగులో ఇప్పటికే దేవర సినిమాతో ప్రేక్షకులను పలకరించిన ఆమె.. ఆ తర్వాత పెద్ది చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే... అయితే సినిమాలో ఆమె పాత్రను చూపించే విధానంపై కొందరు ప్రేక్షకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తాజాగా బాలీవుడ్ టాక్ షో కాఫీ విత్ కరణ్‌లో ఈ వివాదం గురించి జాన్వీ మాట్లాడారు. సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో తాను మరింత జాగ్రత్తగా ఉండాల్సిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక నటిగా తనకూ బాధ్యత ఉందని, ఏదైనా సన్నివేశం అభ్యంతరకరంగా అనిపిస్తే దానిపై మాట్లాడాల్సిందని ఆమె చెప్పుకొచ్చారు.ఇదిలా ఉంటే, ఫిఫ్టీ షేడ్స్ ఆఫ్ గ్రే సినిమాకు దేశీ వెర్షన్ తీస్తే అందులో ఏ హీరోతో నటిస్తారని జాన్వీని అడిగినప్పుడు, పెద్ది సినిమా అనుభవం తర్వాత అలాంటి సినిమా చేయనని ఆమె చెప్పక వచ్చారు.



కమర్షియల్ హంగులు లేకుండానే
పాన్ ఇండియా క్రేజ్..

హీరోయిన్లుగా ఎదగాలంటే గ్లామర్ షో చేయాల్సిన అవసరం లేదని సాయి పల్లవి నిరూపించారు. ఎటువంటి హంగులు ఆర్భాటాలు లేకుండా, కేవలం తన నాచురల్ నటనతోనే ఇండియా మొత్తం తిరుగులేని పాపులారిటీ సంపాదించుకున్నారు. దర్శకుడు నితేష్ తివారీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'రామాయణం' కోసం సాయి పల్లవి భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆమె పారితోషికం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా పెద్ద పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్ల గ్లామర్‌కే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం మొదటి నుంచి మేకప్, ఎక్స్‌పోజింగ్‌లకు దూరంగానే ఉంటున్నారు. కేవలం తన నటనతోనే కోట్ల మంది ఫ్యాన్స్ మనసులను గెలుచుకున్నారు. ఇప్పుడు 'రామాయణం' రెండు భాగాల కోసం రూ. 7 కోట్లు తీసుకోవడం ద్వారా, కేవలం నటనను నమ్ముకుని అత్యధిక రీతిలో పారితోషికం పొందే హీరోయిన్లలో ఒకరిగా నిలిచారు. మన పురాణాల్లో 'సీతాదేవి' పాత్ర చేయడం ఏ నటికైనా చాలా పెద్ద విషయం. ప్రేక్షకుల్లో సీత పాత్రపై ఉన్న గౌరవానికి సాయి పల్లవి రూపం, ప్రవర్తన పర్ఫెక్ట్‌గా సరిపోతాయని డైరెక్టర్ నమ్మారు. ఇక ఎలాంటి గొడవలు, వివాదాలు లేని ఆమె క్లీన్ ఇమేజ్, సింపుల్ లుక్ ఈ క్యారెక్టర్‌కు బాగా సెట్ అవుతాయని అనుకుని ఆమెను ఎంపిక చేశారు. తెలుగు, తమిళ సినిమాల్లో పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవికి ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. ఆమె సినిమాలో ఉందంటే ఆ సినిమాపై అంచనాలు పెరుగుతాయి. అందుకే నార్త్, సౌత్ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి బాలీవుడ్ మేకర్స్ కూడా ఆమెను తమ సినిమాల్లో హీరోయిన్‌గా తీసుకుంటున్నారు. గ్లామర్ షోలకు దూరంగా ఉంటూనే ఇంతటి క్రేజ్, మార్కెట్ సంపాదించడం సాయి పల్లవికి మాత్రమే సాధ్యమైందని చెప్పొచ్చు.

కత్రినను అందుకే దేవతాసుందరిగా ఆరాధిస్తారు!

కత్రిన కైఫ్‌ను అభిమానులు ఎందుకు దేవతాసుందరిగా, టైమ్‌లెస్ బ్యూటీగా ఆరాధిస్తారో మరోసారి రుజువు చేసింది ఈ తాజా –వోగ్ ఇండియా– కవర్ షూట్. అభూ జానీ సందీప్ ఖోస్లా డిజైనర్ డ్రెస్.. దానికి తగ్గట్టుగా అమర్చిన పార ట్రెడిషనల్ మోడరన్ కాంబినేషన్ జ్యూవెలరీలో ఈ బ్యూటీ రాచరికపు కన్నె సిరిలా మెరిసిపోయింది. దశాబ్దాలు గడుస్తున్నా తన గ్లామర్, డిగ్నిటీ, ప్లాటినం బాడీ లాంగ్వేజ్ ద్వారా ఫ్యాషన్ ప్రపంచంలో క్యూట్ ఐకానిక్ స్టాండర్డ్స్‌ను కంటిన్యూ చేస్తోంది. ఈ వోగ్ కవర్ పేజీలో కత్రిన ప్రదర్శించిన ఎలిగెన్స్, డివైన్ ప్రెజెన్స్ తన ప్రతిష్టను మరింత పెంచాయి. ఈ కవర్ షూట్‌లో కత్రిన ఫ్యాషన్ సెన్స్ ప్రత్యేకంగా నిలుస్తుంది. రాయల్ వైట్ అండ్ సిల్వర్ ఎథ్నిక్ వేర్‌కి ఆభరణాల ఎంపిక ఎంతో రీచ్‌గా ఉంది. ఎంపిక చేసుకున్న ఇయర్ రింగ్స్, సిల్వర్ గాజులు క్లాసిక్ స్టైల్ కు పూర్తి రూపానిచ్చాయి. మినిమల్ మేకప్, నాచురల్ హెయిర్‌స్టైలింగ్ ద్వారా --అందం అనేది కష్టపడి సాధించేది మాత్రమే కాదు.. మనసులో నుంచి పొంగిపొర్లే సహజమైన ఆనందం-- అనే విషయాన్ని స్పష్టంగా చాటిచెప్పారు.

గడిచిన కొద్దికాలంలో కత్రిన వ్యక్తిగత జీవితంలో విక్కీ కౌశల్‌తో వైవాహిక బంధం.. అలాగే తల్లిగా బాధ్యతల్లో వచ్చిన మార్పులు తనలో ఒక కొత్త పరిపక్వతను, మానసిక శాంతిని నింపాయి. –మామ్– అయ్యాక కత్రిన ముఖంలో ఒక ప్రత్యేకమైన ప్రశాంతత, పరిపూర్ణత స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన వర్క్–లైఫ్ బ్యాలెన్స్‌ను పాటిస్తూనే.. కేవలం గ్లామరస్ రోల్స్ మాత్రమే కాకుండా తన ఆలోచనా విధానానికి తగ్గట్టుగా వైవిధ్యమైన పాత్రలను మాత్రమే ఎంచుకునే ధోరణి ని కొనసాగిస్తోంది.



దిశా పటానీ ఫోకస్ మొత్తం అక్కడేనా.

బాలీవుడ్ హాట్ అండ్ గ్లామరస్ నటి దిశా పటానీ నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా, ఇప్పుడు బిజినెస్ ఉమెన్‌గా కొత్త అవతారం ఎత్తారు. తనదైన డ్రెస్సింగ్ స్టైల్‌తో ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యే ఈ భామ, తాజాగా 'ణ్ణ' పేరుతో ఒక కొత్త ఫ్యాషన్ అండ్ క్లోథింగ్ బ్రాండ్‌ను అధికారికంగా రేపు ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. నటనలోనే కాకుండా తనలోని డిజైనింగ్ ఆలోచనలను వ్యాపారంలోకి తీసుకొస్తూ దిశా తీసుకున్న ఈ సరికొత్త నిర్ణయం ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఆ విశేషాలు చూద్దాం..

దిశా పటానీ ప్రారంభించిన 'ణ్ణ' క్లోథింగ్ బ్రాండ్‌లో లూజ్‌గా, ఓవర్‌సైజ్డ్‌గా ఉండే దుస్తులు ఎక్కువగా ఉన్నాయి. సాధారణ క్యాజువల్ వేర్‌కు భిన్నంగా కొత్త స్టైల్స్‌తో ఈ కలెక్షన్‌ను రూపొందించారు. దిశాకు కూడా వదులుగా, సౌకర్యంగా ఉండే దుస్తులు ధరించడం ఇష్టమట. అందుకే తనకు నచ్చిన స్టైల్‌లోనే ఈ బ్రాండ్‌ను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ 'ణ్ణ' క్లోథింగ్ లైన్‌లో అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏంటంటే.. స్పేస్, కాస్మిక్ అండ్ ఏలియన్ ఇన్‌స్పైర్డ్ డిజైన్స్.. సాధారణంగా లభించే బట్టల శైలికి భిన్నంగా అంతరిక్షం మరియు గ్రహాంతరవాసుల థీమ్, గ్రాఫిక్స్ ఉపయోగించడం ద్వారా ఈ బ్రాండ్‌కు ఒక ప్రత్యేకమైన అల్ట్రా మోడరన్ అండ్ ఫ్యూచరిస్టిక్ లుక్ వచ్చింది. స్టైలిష్ స్ట్రీట్ వేర్ కలెక్షన్స్ ఇష్టపడే యూత్‌కి ఇది బాగా నచ్చుతుందని చెప్పవచ్చు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA